

సూర్య దినపత్రిక

సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 6 జనవరి 2026 పేజీలు 8


# బాలోత్సవం.. ఉత్సాహభరితం

- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన చిన్నారుల వేషధారణ
- సృజనాత్మకతకు చక్కని వేదిక బాలోత్సవం
- మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత





**పాలమూరు సూర్యన్యూస్:** పిల్లలమర్రి బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని అప్పనపల్లి బృందావన్ గార్డెన్లో ఏర్పాటుచేసిన బాలోత్సవానికి భారీ స్పందన లభించింది. వేలాదిమంది బాలలు బాలోత్సవానికి తరలివచ్చారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ప్రజాకవి అందెశ్రీ వేదికపై ప్రకృతి వనరులు, ప్రజలకష్టసు ఖాలను తెలియజేసే జానపద, సినీ పాటలకు విద్యార్థుల నృత్య ప్రదర్శన లు,అద్భుత అభినయం ఎంతో ఆకట్టుకుంది. ఉత్సాహభరిత వాతావరణం లో బాలబాలికలు ఆడి పాడారు. పిల్లల జాతరలో మొత్తం ఎనిమిది వేదికల్లో ఏర్పా టుచేసిన 19 అంశాల్లో బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. చిత్రలేఖనం వ్యాసరచన, కథ రచన కవితా రచన, జానపదం, శాస్త్రీయ నృత్యం, బతుకమ్మ, విచిత్ర వేషధారణలు, ఏకపాత్ర అభినయం, సైన్స్ ఎగ్జిబిషన్ లఘునాటిక, దేశభక్తి గేయాలు ఫ్యాన్సీడ్రెస్‌లో విద్యార్థులు ప్రదర్శిం చిన అంశాలు చూపరులను ఆకట్టు కుంది. స్వాతంత్ర ఉద్యమకారులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాటం, గొప్పదనాన్ని, బాలికల చదువు ఆవశ్యకతనును గుర్తుచేస్తూ బతుకమ్మ, ఏకపాత్రాభిన యంలో బాలికల ప్రశంసలు అందుకున్నారు. విద్యార్థులు భారీగా తరలిరా వడంతో నిర్వాహకులు తగి న ఏర్పాట్లు చేశారు. వేరువేరు అంశాల పట్ల ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్లో విద్యార్థులు చక్కగా వివరించి శభాష్ అనిపించుకున్నారు. ముఖ్యఅతిథిగా





మిగతా 2లో

# 7వ చిన్న నీటి వనరుల గణన జనవరి 15 లోగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** 7వ చిన్న నీటి వనరుల గణన ఈనెల 15లోగా పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి, తహశీల్దార్‌లు, ఎం.పి.డి.ఓలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ప్రజావాణి కార్య క్రమం అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో చిన్న నీటి వనరుల గణన పై కలెక్టర్ సూచనలు జారీ చేశారు. చిన్న నీటి వనరుల గణన లో మహబూబ్ నగర్ జిల్లా ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేవలం 20 శాతం గ్రామాల్లో మాత్రమే గణన జరిగిందని,జనవరి 15 లోగా నూరు శాతం సర్వేను ఆన్‌లైన్‌లో క్షత్ర స్థాయి లో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు,జి.పి. ఓ.లు,ఫీల్డ్ అసిస్టెంట్ లో గణన పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి,ఎం.పి.డి.ఓ.లను,తహశీల్దార్‌లను వెబెక్స్ ద్వారా ఆదేశించారు. మండలంలో సమావేశం నిర్వహించి గణన పై సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేయాలని ఆమె ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి,డి.ఆర్.డి.ఓ నర్సింహులు, ఆర్.డి. ఓ నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## పురాతన కట్టడాలను కాపాడుకోవాల్సిన

# బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

- గచ్చుబాయి శివాలయానికి తన వంతు సహకారం అందిస్తా
- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తి సూర్య న్యూస్ :** పురాతన కట్టడాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని పురాతన గచ్చు బావి శివాలయాన్ని ఆయన సందర్శించారు, ఈ సందర్భంగా శివాలయం లో ఆయన ప్రత్యేక

మిగతా 2లో





# మిల్లర్ల ధాన్యం మాయం...?



- సీఎంఆర్ పేరిట ధాన్యం అక్రమ దందా
- విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు చేపట్టిన బయటికి పొక్కకుండా జాగ్రత్తలు
- ఓ మిల్లర్ నాయకుడు ప్రభుత్వానికి పెద్ద ఎత్తున బాకీ ఉన్నట్లు ఆరోపణలు

**సూర్య, వనపర్తి ప్రతినిధి:** సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) ధాన్యం పెద్ద మొత్తంలో మాయమైంది.రాష్ట్ర ప్రభుత్వానికి బియ్యం పట్టించి ఇవ్వాల్సిన ఓమిల్లర్ నాయకుడు ఆ ధాన్యాన్నే పక్కదారి పట్టించారు. ఎప్పటికప్పుడు మిల్లులను తనిఖీలు చేయాల్సిన సివిల్ సప్లయిస్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదు. దీంతో సదరుమిల్లర్ మూడు మిల్లల నుంచి ధాన్యాన్ని పక్కదారి పట్టించారు.వారం రోజుల క్రితం సదరు మిల్లర్ నాయకుడికి ఉన్న మిల్లులను విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు చేపట్టారు. కానీ సర్పంచ్ ఎన్నికల సాకుతో తప్పించుకున్నారు.కానీ అధికారులు వనపర్తి జిల్లా సోలిపూర్ సిందూజ ఆగ్రో ఇండస్ట్రీస్ మిల్లులో తనిఖీలు చేపట్టారు.ఉదయం నుంచి అధికారులు తనిఖీలు చేపట్టారు. సదరు మిల్లర్ నాయకుడికి మూడు మిల్లులు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వానికి కోట్లలో సదరు మిల్లర్ బాకీ ఉన్న నిమ్మకు నిరేత్తనట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు మిల్లర్‌కు కేటాయించిన ధాన్యం విషయంలో సదరు మిల్లర్ అక్రమ దందా బయటకు పొక్కకుండా జాగ్రత్త పడినట్లు విమర్శలు వస్తున్నాయి.



## సమస్య పరిష్కరిస్తాను




**ఇటిక్యాల సూర్య న్యూస్:** గోపాల్ దిన్నె గ్రామ పంచాయతీ పరిధిలోని 1 నుండి 20 వరకు వరకు గల భూముల రిజిస్ట్రేషన్ ధరలు చాలా ఎక్కువగా ఉన్నవి ప్లాట్ల ధరల మాదిరిగా ఉండడము వలన స్వంత కుటుంబ సభ్యుల పేర్ల మీద భూములను మార్పు చేసుకోవడం కష్టముగా ఉన్నది. జిల్లా కలెక్టర్‌కి ప్రజావాణిలో గ్రామస్తులు గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందిగా ఉన్న భూముల రిజిస్ట్రేషన్ ధరల సమస్య ను తెలియ చేయడం జరిగింది. కలెక్టర్ ఈ సమస్యను కమిటీ ద్వారా పరిష్కారం చేస్తామని తెలియపరచడము జరిగినది సర్వా రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల బలోపేతానికి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ

### - విద్యాసంస్థల్లో మౌళిక వసతుల నిర్మాణాల కోసం రూ. 10.65 కోట్లు మంజూరు

### - సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** వనపర్తి నియోజకవర్గంలోని పలు విద్యాసంస్థల బలోపేతంపై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగానే ... ఖిల్లాఘణపురం మండల బాలుర ఆశ్రమ పాఠశాలలో డార్మెటరీ, డైనింగ్‌హాల్ నిర్మాణాలకు రూ. 2కోట్లు,వనపర్తి మండలం మర్రికుంటలోని బాలికల గిరిజనరెసిడెన్షియల్ పాఠశాలలో డైనింగ్ హాల్,వంట గదుల నిర్మాణానికి రూ 1.50 కోట్లు,బాలికల గిరిజన గురుకుల పాఠశాల అధ్యాపక నివాస సముదాయ నిర్మాణానికి రూ 1.50 కోట్లు,పెద్దమందడి మండలం బుగ్గపల్లి తాండ రాజపేట శివారులోని బాలుర గిరిజన గురుకుల పాఠశాలలో డైనింగ్ హాల్, అధ్యాపక నివాస సముదాయ భవన నిర్మాణాలకు సంబంధించి రూ3 కోట్లు, అర్బన్ రెసిడెన్షియల్ బాలుర వసతి గృహ నిర్మాణానికి రూ.2.65 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన పనుల ప్రారంభానికి టెండర్ ప్రక్రియ కొనసాగుతున్నాయని,ఈ భవన నిర్మాణాలతో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని విద్యాసంస్థలన్నీ బలోపేతం అవుతాయని ఎమ్మెల్యే మేఘా రెడ్డి పేర్కొన్నారు.

## కొత్తకోట మునిసిపాలిటీలో బోగస్ ఓట్ల తొలగింపుకు డిమాండ్



**కొత్తకోట సూర్య న్యూస్ :** జనవరి 5 2026 కొత్తకోట పట్టణ మునిసిపాలిటీ ఓటర్ లిస్ట్‌లో తీవ్ర తప్పిదాలు ఉన్నాయని బీఆర్ఎస్ మాజీ సిడిసి చైర్మన్ చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు. గెలుపోటములను ప్రభావితం చేసే విధంగా నకిలీ ఓటర్ల జాబితాలో కొనసాగుతున్నారని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం పట్టణంలో నివసించని వారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లు ఇప్పటికీ ఓటర్ లిస్ట్‌లో ఉండటం వల్ల నిజమైన ఓటర్ల హక్కులు దెబ్బతింటున్నాయని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఎన్నికల అధికారులు తక్షణమే స్పందించి, పట్టణంలో లేని ఓటర్ల పేర్లను వెంటనే తొలగించాలని, ఓటర్ లిస్ట్ సవరణకు తగిన సమయం ఇవ్వాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త ఓటర్ నమోదు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఓటర్ లిస్ట్ పూర్తిగా తెలుగు భాషలో ఉండి, ప్రతి ఓటర్ పేరు పక్కన ఫోటో స్పష్టంగా ఉండే విధంగా జాబితాను రూపొందించాలని కోరుతున్నారు. బోగస్ ఓట్ల తొలగింపుతోనే పారదర్శకమైన, న్యాయమైన ఎన్నికలు సాధ్యమవుతాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 7న క్రికెట్ జట్ల ఎంపిక

**మహబూబ్‌నగర్ క్రీడలు సూర్యన్యూస్:** అసోసియేషన్‌ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించే సౌత్ జోన్ మరియుఆల్‌ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ క్రికెట్ స్త్రీ మరియు పురుషుల ఎంపికలను జనవరి 7న జిల్లా స్టేడియంగ్రౌండ్‌లో ఉదయం 9 గంటలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లుపీయూ పీడీ డా శ్రీనివాసులు సోమవారం ఒక్రపకటనలో తెలిపారు. ఈఎంపికలను పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ ఆదేశాలమేరకు నిర్వహించుచున్నట్లు ఒక ప్రకటనలు తెలిపారు. ఈ ఎంపికలకు పాలమూరు యూనివర్సిటీలోని అన్ని డిగ్రీ కాలేజ్ పీజీ కాలేజెస్ ప్రొఫెషనల్ కాలేజీలు విద్యార్థులు కూడా పాల్గొనవచ్చు. ఇందులో పాల్గొనే క్రీడాకారుల యొక్క వయసు 17 నుంచి 20 సంవత్సరాలు లోపల ఉండి వారు తమ తమ కళాశాలలో చదువుతున్నట్లు బోనఫైడ్ సర్టిఫికెట్ పై ఆయా కళాశాల ప్రిన్సిపల్ సంతకంతో కూడిన బోనఫైడ్లు తీసుకురావాలని ఇందులో ఎంపికైన క్రీడాకారులు అన్నా యూనివర్సిటీ తమిళనాడులో జరుగు పోటీల్లో పాల్గొంటారని పాలమూరు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ తెలిపారు.

## నూతనంగా ఎన్నికైన జర్నలిస్టు కార్యవర్గానికి సన్మానం



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్యన్యూస్:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఐజేఏ) సంఘం నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా సోమవారం సాయంత్రం కార్యవర్గాన్ని సాహితీ మిత్రులు, కవుల తరపున ఘనంగా సన్మానించారు. అధ్యక్షులుగా ఏ. పరిపూర్ణం, ప్రధాన కార్యదర్శిగా బీ. వెంకటేష్, కోశాధికారిగా బాదం పరమేష్ ఎన్నికైన నేపథ్యంలో జడ్పీ హెచ్ఎస్ గ్రౌండ్ ఆవరణలో కవులు, కళాకారుల మిత్రబృందం వారిని సత్కరించింది. గత 20 సంవత్సరాలుగా పత్రికా రంగంలో నిరంతరం సేవలందిస్తూ ప్రజా సమస్యలపై వార్తల ద్వారా సమాజ అభ్యుదయానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల సేవలను ప్రశంసించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పాల్గొన్న మిత్రులు వనపట్ల సుబ్బయ్య, ఎదిరెపల్లి కాశన్న, పీ. వహీద్ ఖాన్, క్రాంతి కుమార్, ఎండీ. ఖాజా, గంగాధర్, నిరంజన్, పరుశరాం, కూరాకుల రాజు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాల స్థలాన్ని చూపండి




**ఇటిక్యాల సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం సాస నూల్ గ్రామంలో 1984 85లో సర్వేనెంబర్ 2003లో ఎకరాల 2.19 గుంటల స్థలంలో 35 మందికి ఇంటి స్థలాలు ఇచ్చారని వాటికి స్థలాలు చూపనందున భూమి విక్రయించిన యజమాని సుంకన్న పేరు పై మళ్లీ పట్టా చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని మాకు పట్టాలు ఇచ్చిన భూమిని ఎలా మారుస్తారని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మనారాయణకు. సాసనూల్ గ్రామ సర్పంచ్. రేణుక బిసన్న లబ్ధిదారులు వినతి పత్రంలో తెలియజేశారు. తమకు 2003లో ఇచ్చిన ఇంటి పట్టాలు ఎలా రద్దు చేస్తారని అంటే స్థలం యజమానికి పట్టా చేయకముందే మాకు ఇంకొక సర్వే నంబరు 202లో తమకు ఇంటి పట్టాలు ఇవ్వాలని వారు కోరారు. తాము గత 40 ఏళ్ల నుండి ఇంటి స్థలాలు చూపుతారని ఆశగా ఎదురు చూశామని నేటి వరకు ఇంటి స్థలాలు ఎక్కడ ఉన్నాయో చూపనందున తమదేవుడా ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ విచారణ చేసి 35 మందికి ఇంటి పట్టాల స్థలాలు చూపాలని వారు ఆ వినతి పత్రంలో కలెక్టర్ ను కోరారు.

## నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

### - అవుసలికుంట సర్పంచ్ కోడావత్ మంగమ్మ



**లింగాల, మేజర్ న్యూస్ :** గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్య తీసుకుంటున్నట్లు అవుసరంకుంట సర్పంచ్ కోడావత్ మంగమ్మ అన్నారు. సోమవారం గ్రామంలోని ఏడవ వార్డులో బోర్వెల్ ఏర్పాటుకు భూమిపూజ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఏడవ వార్డులో దీర్ఘకాలికంగా నీటి సమస్యతో బాధపడుతున్న ప్రజల ఇబ్బందులను గుర్తించిన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు సొంత నిధులతో బోర్ వేయిస్తున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు సహకారంతో వివిధ వార్డులలో నెలకొన్న సమస్యలపై త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న జనాభాకు కనుగుణంగా నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల అభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శివ,కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన



**పాలమూరు సూర్యన్యూస్:** జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి ఇందిర ఆధ్వర్యంలో సోమవారం మహబూబ్నగర్ రూరల్ మండలంలోని గాజులపేట గ్రామంలో రోడ్డు ప్రమాదాలు నివారణ,న్యాయ సేవ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాల బారిన పడకుండా చూడాలని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని, బాల్య వివాహాలను ప్రోత్సహించ వద్దని, బాలల హక్కులను కాపాడాలని సూచించారు కార్యక్రమంలో గాజులపేట గ్రామ సర్పంచి చ్చర పద్మ శేఖర్, ఉప సర్పంచ్ కుమ్మరి రాజన్న గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, పి ఎల్ వి రవికుమార్, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## బాలోత్సవం.. ఉత్సాహభరితం

(మొదటిపేజీ తరువాయి)



పాల్గొన్న బెక్కరి అనిత మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మ కతను వెలికి తీసేందుకు బాలోత్సవం చక్కని వేదికగా మారబోతుందని, తల్లిదండ్రులు విద్యాసంస్థలు ప్రోత్సాహం చాలని కోరారు. ఆయా వేదికల్లో జరిగిన ప్రదర్శనలు తిలకించి, ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. పిల్లలమర్రి బాలోత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బెక్కం జనార్దన్,డాక్టర్ ప్రతిభ జాతీయ అంతర్జాతీయ స్థాయిలోనూ చక్కటి ప్రదర్శనలు ఇచ్చి తెలంగాణ పేరు, ప్రతిష్టను పెంచడమే లక్ష్యంగా బాలోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరాంజనేయులు, కోశాధికారి ప్రమోద్ కుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

(మొదటిపేజీ తరువాయి)

పూజలు నిర్వహించారు, అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ గత 50 రోజులుగా గచ్చుబావి శివాలయంలో జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలిస్తున్నామని,నన్ను ఈ మహత్తర కార్యంలో భాగస్వామ్యం చేస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయం, కోనేరు అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. పురాతన దేవాలయాల సంరక్షణతో పాటు ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు, కల్వకుర్తి గచ్చుబావి శివాలయాన్ని గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేలా అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆలయాన్ని సందర్శించి, పునరుద్ధరణ పనులను తన సహకారాన్ని అందించడానికి ముందుకు వచ్చిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి శాలువాతో సత్కరించి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,గచ్చుబావి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు,యువకులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థి విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ : సర్పంచ్ కే. భగవంత్



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని కుర్తి రావులచెరువు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సర్పంచ్ భగవంతు జన్మదిన సందర్భంగా విద్యార్థి, విద్యార్థులకు సర్పంచ్ భగవంతు చేతుల మీదుగా విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. నేను బాల్యంలో చదువుకున్న పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. పటేల్ శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ గౌడ్, దేవన్న, మల్లప్ప, వెంకటన్న, ఆనంద రాజ్, దేవరాజ్, రాజేష్, వైయస్ కిష్టప్ప, అగ్గి జయన్న, రాజశేఖర్ విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు మంత్రి వాకిటి శ్రీహరికి ఆహ్వానం



**మక్తల్ సూర్యన్యూస్:** మేడారంలో జరగబోయే సమ్మక్క సారలమ్మ జాతరకు రాష్ట్ర క్రీడా,పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని.. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఇద్దరూ ఆహ్వానించారు. సోమవారం అసెంబ్లీ హాల్ లో స్వయంగా ఆహ్వాన పత్రికను మంత్రి వాకిటి శ్రీహరికి అందజేశారు. ఈ నెల 29 న ప్రారంభం కానున్న ప్రపంచం లోనే అతి పెద్ద గిరిజన జాతర కు రావలసిందిగా మంత్రి శ్రీహరికి ఆహ్వానం పలికారు. జాతరకు తానుతప్పకుండ వస్తానని ఇరువురు మంత్రులకు ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ



**గోపాలపేట సూర్య :** గోపాల్పేట మండలంలో ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి కర్ణ శ్రీ సోమవారం తనిఖీ చేశారు మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రం మున్ననూరులోని హకా ఫార్మర్ సర్వీస్ సెంటర్ ను తనిఖీ చేశారు డీలర్స్ అందరూ ఫెర్టిలైజర్స్ లైసెన్స్ రిజిస్టార్ మెయింటెనెన్స్ చేయాలని సూచించారు ధరల పట్టిక అందుబాటులో ఉంచాలని యూరియాను నిల్వను ప్రదర్శించాలని తెలిపారు రైతులకు నాణ్యమైన ఎరువులు మాత్రమే అమ్మాలని తెలిపారు మండలంలో రైతులకు సరిపడు యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని వివరించారు ఎరువులను ఎమ్మార్పీ ధరలకు మాత్రమే అమ్మాలని డీలర్స్ కు సూచించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగరాజు రైతులు దుకాణ యజమానులు ఉన్నారు.

## బి.ఎడ్. రికార్డ్స్ విద్యార్థులకే ఇవ్వాలి



**మహబూబ్‌నగర్ పియూ సూర్యన్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయ పరిధిలోని 29 బి.ఎడ్. కళాశాలల విద్యార్థుల మొదటి సెమిస్టర్ రికార్డులను పాలమూరు విశ్వవిద్యాలయ పరీక్షల విభాగంలో సోమవారం మోడరేషన్ చేశారు.విద్యార్థులు రాసిన అన్ని రికార్డులను సమగ్రంగా పరిశీలించి, రాబోయే విద్యా సంవత్సరంలో రికార్డుల్లో తీసుకోవాల్సిన మార్పులు, పాటించాల్సిన జాగ్రత్తలు మరియు ఇతర ముఖ్యమైన సూచనలను విద్యావిభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా. డి. సునీత వివరించారు. పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ సూచన మేరకు బిఎడ్ విద్యార్థుల రికార్డ్స్ అన్ని పరిశీలించిన తర్వాత మాడరేషన్ అనంతరము విద్యార్థులకి తిరిగి ఇవ్వాలని అన్నారు.ఇవి వారికి వారి యొక్క ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో ఉపయోగపడతాయని ప్రతి బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపల్స్ విద్యార్థులకు రికార్డ్స్ తిరిగి తప్పకుండా ఇవ్వాలని ఈ సందర్భంగా పరీక్షల నియంత్రణ అధికారి గుర్తుచేశారు. కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డా.దుర్గేష్, డా. సుజాత ,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా._. ప్రవీణ ,విద్యా కళాశాల ప్రిన్సిపల్ డా. ఏ. కరుణాకర్ రెడ్డి ,హెచ్ఓడీ డా. ఆంజనేయులు, పరీక్షల విభాగ ఇన్చార్జి సురేష్ పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి

### - పదర ఎంపీఈఓ కే హనుమంత నాయక్





**పదర. సూర్య న్యూస్ :** ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పదర ఎంపీఈఓ కే హనుమంతు నాయక్ తెలిపారు. అందులో భాగంగా సోమవారం నాడు పదర మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పదర మండలంలోని 10 గ్రామ పంచాయతీల సర్పంచులను ఉపసర్పంచులను. మండల స్థాయి అధికారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచులు. ఉపసర్పంచ్లు. అధికారులు కలిసి సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్తు కార్యాలయం ఆధ్వర్యంలో సర్పంచులను. ఉప సర్పంచులను శాలువలు కప్పి ఘనంగా సన్మానించడం జరిగిందని ఎంపీ ఈవో హనుమంతు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పదర సర్పంచ్ రాయ ఎల్లమ్మ. వంకేశ్వరం సర్పంచ్ మౌనిక. ఎంపీడీవో వెంకటయ్య. జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు. వివిధ గ్రామాల సర్పంచులు. ఉపసర్పంచ్లు. అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి

### - వెనిజులా అధ్యక్షుడుని వెంటనే విడుదల చేయాలి సిపిఎం డిమాండ్

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్




**అచ్చంపేట సూర్యన్యూస్:** వెనిజులా అధ్యక్షుడిని లాటిన్ అమెరికా దేశాలపై కక్ష కట్టడం ట్రంప్ యొక్క అహంకారానికి నిదర్శనమని సోషలిస్ట్ విశాలపై అమెరికా పెత్తనం వెంటనే నశించాలని డిమాండ్ చేస్తూ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం కేంద్రంలో సోమవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ మార్క్సిస్టు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వర్ధశీ సైదులు అధ్యక్షతన నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్ మాట్లాడుతూ వెనిజులా అధ్యక్షని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రభుత్వం అతన్ని అరెస్ట్ చేయడం సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండించింది. చమురు నిక్షపాలు, బంగారం, గనులపై కన్నేసిన ట్రంపు అమెరికా సైనికులను 30 మందిని పంపి వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మధురను తన భార్యను నిర్బంధించడం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అహంకారానికి నిదర్శనమని ఆయన అన్నారు. అదేవిధంగా అమెరికా ఇతర దేశాలపై ప్రత్యక్షంగా పరోక్షంగా దాడులకు పాల్పడుతూ బెదిరింపులు పాల్పడుతూ తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని అమెరికా ప్రయత్నించడం ట్రంప్ యొక్క అనుసరిస్తున్న విధానాలకు విరుద్ధమని ఆయన అన్నారు. సామ్రాజ్యవాద దేశాలు అమెరికాకు జూనియర్ భాగస్వామిగా వ్యవహరిస్తున్న మోడీ అమెరికాపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం విడ్డూరమని ఆయన అన్నారు. మరొకవైపు లాటిన్ అమెరికా దేశాలను భయపెడుతూ వాటిని లొంగదీసుకోవడానికి గతంలో ఇరాన్, ఇరాక్, దేశాలపై కూడా పెత్తనం చెలాయించిన ట్రంప్ వెనిజులా అధ్యక్షని అరెస్టు చేసిన తర్వాత క్యూబా చీలి కొలంబియా లాంటి దేశాలను కూడా బెదిరిస్తూ వెనిజులాకు పట్టిన గతే మీకు పడుతుందని బెదిరించడం ట్రంప్ యొక్క అహంకారమని ఈ అహంకారాన్ని అనేక దేశాలు వ్యతిరేకిస్తున్నాయని ప్రత్యక్షంగా పరోక్షంగా వెనుజులాకు అనేక దేశాలు బాసటగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా ట్రంప్ యొక్క అహంకారం లోనే అతని పతనం ప్రారంభమవుతుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. వెనుజులా అధ్యక్షన్ని అరెస్టుపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటనే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అమ్రాబాద్ మండల కార్యదర్శి మల్లేష్,అచ్చంపేట మండల కార్యదర్శి వర్ధశీ సైదులు, మహిళా సంఘం జిల్లా నాయకురాలు నిర్మల,లక్ష్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్, నాయకులు రాజు, రమేష్, సురేష్, సింగారం డ్యూటీ సర్పంచ్ శివ నాయక్, సిపిఎం మండల నాయకులు సభ్యులు వెంకటయ్య, రేనయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఫార్మసీ అధికారుల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా డీఎం అండ్ హెచ్ఓ

### - ఫార్మసీ ఆఫీసర్ల సేవలను కొనియాడిన డీఎం అండ్ హెచ్ఓ డా. రవి కుమార్ నాయక్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్యన్యూస్:** తెలంగాణ ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.రవికుమార్ నాయక్ టీజీపీఓఏ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వైద్య మరియు ఆరోగ్య శాఖలో ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్ల పాత్ర ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలుఅందించడంలో ఫార్మసీ ఆఫీసర్లు వెన్నెముకలాంటి వారని అన్నారు. ఔషధాల సరఫరా, నిల్వల నిర్వహణ, రోగులకు సరైన మందుల పంపిణీ వంటి అంశాల్లో వారి సేవలు అభినందనీయమని తెలిపారు. ఔషధీ నమోదులో రాష్ట్ర స్థాయిలో జిల్లా ను మొదటి స్థానంలో నిలిపినందుకు ఫార్మసీ ఆఫీసర్ల సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే ఫార్మసీ ఆఫీసర్ల బాధ్యతాయుతమైన సేవలు అత్యంత అవసరమని, భవిష్యత్తులో కూడా ఇదే నిబద్ధతతో పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీజీపీఓఏ జిల్లా అధ్యక్షుడు ఎం. సురేష్ కుమార్, కార్యదర్శి శ్రీనివాసులు, ఖజానాదారు దామగట్ల కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు జీకే వెంకటేష్, బాలరాజ్, సీనియర్ ఫార్మసీ అధికారులు శ్రీకాంత్, సంతోష్, సంపత్, సాయిరాం, రఘు, వినోద్ పాల్గొన్నారు.

## ఉప్పునుంతల మండల గ్రామాల్లో నర్సరీల తనిఖీ చేసిన ఎంపీడీవో వరుణ్ తేజ్



**ఉప్పునుంతల సూర్యన్యూస్:** ఉప్పునుంతల మండల పరిధిలోని మామిళ్ళపల్లి, మర్రిపల్లి, ఉప్పరపల్లి, మొల్గర మరియు పెద్దాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను ఎంపీడీవో వరుణ్ తేజ్, ఏపీవో పర్వతాలు, టెక్నికల్ అసిస్టెంట్ ఉమాపతి కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా నర్సరీల్లో పెంచుతున్న మొక్కల సంరక్షణ, నీటి సదుపాయం, శుభ్రత, మొక్కల పెరుగుదల తదితర అంశాలపై అధికారుల బృందం సమీక్ష నిర్వహించింది. నర్సరీల నిర్వహణలో లోపాలు లేకుండా చూడాలని, నాణ్యమైన మొక్కలు పెంచేలా చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ సెక్రటరీలకు వారు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ లక్ష్యల మేరకు నర్సరీలను సమర్థవంతంగా నిర్వహిస్తూ గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేయాలని అధికారులు తెలిపారు. గ్రామాభివృద్ధిలో నర్సరీలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొంటూ, నిరంతర పర్యవేక్షణతో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.

## అంగన్వాడి కేంద్రంలో ఉచిత దుస్తుల పంపిణీ



**మాగనూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో సోమవారం సర్పంచ్ దండు. జనార్ధనమ్మ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ చిన్నారులకు ఉచిత దుస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడులుతో సమానంగా అంగన్వాడీ కేంద్రాలకు కూడా చిన్న పిల్లలకు డ్రెస్ కోడ్ అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాలతో కూడిన ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దింటి రాజు, మాజీ మక్తల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాకిటి. శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చక్రపాణి రెడ్డి, హంగన్వాడీ టీచర్లు సత్తెమ్మ, శోభ జగదీశ్వరి, తులసి, మరియు ఆయలు చిన్నారి విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

## - సమస్యల పరిష్కారానికి చర్యలు దాసర్లపల్లి సర్పంచ్ రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్ శంకర్



**ఉప్పునుంతల సూర్య న్యూస్:** గ్రామ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా దాసర్లపల్లి గ్రామ నూతన సర్పంచ్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం క్షేత్రస్థాయి పర్యటనలను కొనసాగిస్తోంది. ఈ క్రమంలో సోమవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలను ఉపసర్పంచ్ పొన్నగంటి శంకర్, వార్డు సభ్యులతో కలిసి సర్పంచ్ సందర్శించారు.పర్యటన సందర్భంగా పాఠశాలల్లోని విద్యా బోధన, విద్యార్థుల హాజరు శాతం, మౌలిక సదుపాయాల పరిస్థితిని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. తరగతుల నిర్వహణ, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలపై సమీక్షించారు.అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, గర్భిణీ మహిళలు, బాలింతలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు, ఆయాలతో మాట్లాడి వివరాలు సేకరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో కిటికీలు, ఫ్యాన్లు, ఇతర మౌలిక వసతుల కొరత ఉన్నట్లు పాలకవర్గం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ "గ్రామంలోని పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే విద్యాసంస్థలు బలోపేతం కావాలి. పాఠశాలలు, అంగన్‌వాడీల్లో ఉన్న చిన్నచిన్న సమస్యలను పంచాయతీ నిధులతో వెంటనే పరిష్కరిస్తాం. పెద్ద సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తాం. ప్రతి నెలా విద్యాసంస్థలను సందర్శించి ప్రగతిని సమీక్షిస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సైకిలింగ్ పోటీలకు మక్తల్ విద్యార్థుల ఎంపిక



**మక్తల్ సూర్య న్యూస్ :** డిసెంబర్ 28 నుండి 30 వరకు మేడ్చల్ జిల్లా కీసరలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ రోడ్ స్పీడ్ సైకిలింగ్ పోటీలలో నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ పీఈటీ బి.గోపాలం ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి 16 మంది బాలబాలికలు పాల్గొని, 10 లక్షలు, 8 లక్షలు, 6 లక్షల విలువైన రేసింగ్ సైకిళ్లతో పోటీపడి, మన విద్యార్థులు 5 వేల విలువచేసే మామూలు సైకిళ్లతో పాల్గొని అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటి, 19 సంవత్సరాల లోపు10కి.మీ. రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలలో వినయ్ కుమార్ ఎడవెల్లి అంబిక ముదుమల్ జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆనందాన్ని వ్యక్తపరుస్తూ తెలిపారు. జాతీయస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన వినయ్ కుమారును, అంబికను ఈనెల 5 న మక్తల్ పోలీస్ స్టేషన్లో సీఐ రామ్ లాల్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి విద్యార్థులు సాధించిన సిల్వర్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.సీఐ రామ్ లాల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ... జాతీయ స్థాయి సైకిలింగ్ పోటీలకు ఎంపిక కావడం ఆషామాషీ కాదని, బి. గోపాలం సొంత ఖర్చులతో 70 ఏళ్ల వయసులో కూడా విద్యార్థులకు వివిధ క్రీడలలో మెరుగైన శిక్షణ ఇస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయికి క్రీడలకు పంపడం గొప్ప విశేషమని ,ఈ ప్రాంతం నుండి దాదాపు 150 మంది వివిధ క్రీడలలో గోపాలము ద్వారా జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్నారని, 30 మంది ప్రభుత్వ పీఈటీలుగా ఉద్యోగం పొందారని గోపాలమును క్రీడా ద్రోణాచార్యుడిగా వారు అభివర్ణించి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించి, క్రీడలకు క్రీడాకారులకు పూర్తి సహకారం అందిస్తామని వారు తెలిపారు. ఈనెల 12 నుండి 17 వరకు జార?ండ్ రాంచి లో జరుగు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని బి.గోపాలం తెలిపారు. అలాగే నవ్య శ్రీ మహబూబ్ నగర్ అభిజ్ఞ ముదుమల్ దీక్షిత దావాస్ పల్లి బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు బి.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు రుద్ర సముద్రం రామలింగం, నర్వ గురుకుల పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ టి. అవంతి , వినయ్ కుమార్ తండ్రి డ్రైవర్ గోవింద్, ఎడవెల్లి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# పేట ప్రగతికి పునాది వేసిన బిజెపి : బిజెపి పట్టణ అధ్యక్షుడు వినోద్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట పట్టణ ప్రగతికి 1987 లోనే అప్పటి మున్సిపాలిటీ తొలి మహిళా, బిజెపి మొదటి చైర్మన్ లలిత నాగరావు పునాది వేశారని పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ అన్నారు.సోమవారం ఆయన పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శులు వద్దె దత్తు,నక్క సత్యనారాయణతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ పట్టణానికి తొలి మహిళా బిజెపి చైర్మన్ గా లలిత నాగు రావు చేసిన అభివృద్ధి పనులు నేటికీ కనబడుతున్నాయి అని అన్నారు.ఆమె హయాంలో వీధి వీధికి అంతర్గత శాబాద్ ఫ్లోరింగ్ రోడ్లు,మహిళకు కమ్యూనిటీ హాళ్లు,కుట్టు మిషన్ కేంద్రాలు,కమ్యూనిటీ మరుగు దొడ్డు, అప్పట్లోనే పట్టణంలో వీధి వీధికి బోర్లు వేసి రోజు రెండు పూటలా తాగు నీరు అందించారని అన్నారు. అలాగే ఆమె హయాం లోనే మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదించారు అని తెలిపారు. అనంతరం స్వర్గీయ మాజీ బిజెపి మున్సిపల్ చైర్మన్ గడ్డం సాయిబన్న హయాంలో మున్సిపల్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారని అలాగే సత్యసాయి నీటి పథకం ద్వారా తాగు నీరు అందించారని విధి వీధిలో సి సి రోడ్లు వేయడం జరిగిందని వివరించారు. ఆయన తరువాత రాంచందర్ సాఖరే అభివృద్ధిని కొనసాగించారని అన్నారు.అలాగే బిజెపి పాలనలోనే బిజెపి ముందిపల్ పాలకవర్గం పట్టణంలో ప్రధాన రహదారి విస్తరణకు ప్రతిపాదించి తీర్మానించడం జరిగిందని అన్నారు.ఇలా పట్టణ అభివృద్ధి కృషి చేస్తు అధికారంలో లేని సమయంలో బిజెపి ఉద్యమాలు చేసి అనేక సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు.పట్టణంలో మరింత అభివృద్ధి కోసం పట్టణ ప్రజలు బిజెపికి అండగా నిలవాలని కోరారు.

# రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఐజ విద్యార్థి ఎంపిక

## - జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం - విద్యార్థికి ఘన సన్మానం



**ఐజ సూర్య న్యూస్ :** వైజ్ఞానిక రంగంలో ఐజ విద్యార్థి తన ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. పి.ఎమ్.శ్రీ జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న పి. రవిచంద్ర జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఃఅభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానంః అనే అంశంపై విద్యార్థి ప్రదర్శించిన నమూనా జిల్లాలోనే ఉత్తమమైనదిగా ఎంపికైంది. జిల్లా స్థాయిలో విజయం సాధించి, ఐజ పాఠశాల కీర్తిని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లిన రవిచంద్రను పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి డి. రాములు మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ ప్రాజెక్టు రూపకల్పనలో విద్యార్థికి దిశానిర్దేశం చేసిన మార్గదర్శక ఉపాధ్యాయులు (గైడ్ టీచర్) డి. భాస్కర్ ని కూడా ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయికి వెళ్లాలని ఆకాంక్ష: ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతకు ఈ విజయం నిదర్శనమని కొనియాడారు. రాష్ట్ర స్థాయిలో కూడా తన ప్రతిభను చాటి, ఈ నమూనా జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని రవిచంద్రకు అభినందనలు తెలియజేశారు.

# రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలో లలితకు ద్వితీయ బహుమతి

## - రూ 25,000ల నగదు బహుమతి



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** తెలంగాణ డిగ్రీ కళాశాలల బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్, మంథని వారి ఆర్థిక సహకారంతో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాస రచనా పోటీలో నాగర్‌కర్నూల్ జిల్లా, బిజినపల్లి మండలం, మంగనూరు గ్రామానికి చెందిన లలిత ద్వితీయ బహుమతి సాధించారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన అమిస్తాపూర్ సాయిలు, మంగమ్మ దంపతుల కుమార్తె అయిన లలిత ప్రస్తుతం ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్నారు. సావిత్రిబాయి పూలే జీవితం మరియు ఉద్యమం ఉ సమకాలీన సమాజానికి ప్రాసంగికత"లి అనే అంశంపై లలిత రచించిన వ్యాసం న్యాయనిర్ణేతలను ఆకట్టుకొని ఈ ఘన విజయం సాధించింది. ఈ పోటీ గత నెల 28నిర్వహించారు.ఈ సందర్భంగా లలితకు రూ.25,000 నగదు బహుమతి మరియు మెమెంటో అందజేశారు. ఈ విజయాన్ని అభినందిస్తూ సోమవారం ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ జహాన్ మాట్లాడుతూ, లలిత సాధించిన ఈ విజయం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. విద్యా రంగంలో ఆమె మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బి.ఎ డిపార్ట్మెంట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# గుడిబండ సర్పంచును సన్మానించిన మాజీ జడ్పీటీసీ



**అడ్డాకుల, సూర్య న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని గుడిబండ గ్రామ సర్పంచు లక్ష్మమ్మ , ఉప సర్పంచు చెన్నయ్య, వార్డు సభ్యులను సోమవారం అడ్డాకుల మాజీ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు.వార్డు సభ్యులు కృష్ణయ్య, కుమార్, కొండన్న, వెంకటమ్మ, మైబమ్మ, నరసింహులను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ గ్రామపంచాయతీ పాలకవర్గం పాత్ర చాలా కీలకమైనదని, ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులను సత్వరంగా సమకూర్చాలని గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అడ్డాకుల మండల సింగిల్విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అడ్డాకుల మండల అధ్యక్షులు టి. శ్రీనివాస్ రెడ్డి, కందూర్ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రమేష్ గౌడ్, మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, తిమ్మాయిపల్లి తాండ సర్పంచ్ రవి నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగన్న గౌడ్, చక్రపాణి రెడ్డి, రవీందర్ రెడ్డి , వెంకట్ రాములు, మల్లికార్జున్, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, కదిరె శ్రీనివాస్ యాదవ్, రాజు నాయక్, బొడ్డు రమేష్, ఎలుసరి బాలరాజు, వెంకటేష్ యాదవ్ స్వామి, గ్రామస్తులు సంకరి రమేష్, చెన్నయ్య, భాస్కర్ యాదవ్, చంద్రయ్య, సత్యన్న, మహేష్ యాదవ్, వార్డ్ నెంబర్ శ్రీనివాసులు, సందీప్ గ్రామ నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాకొండలో చురుగ్గా సాగుతున్న సిసి రోడ్లు : సర్పంచి.బి. స్వామి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని రాకొండ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్నాయి, ఎస్సీ సబ్ ప్లాన్, ఎన్ఆర్ఈజీఎస్ పథకాల నిధులు రూ. 70 లక్షలు వెచ్చించి గ్రామంలో వివిధ కాలనీల వెంట సీసీ రోడ్ల నిర్మాణం పనులు చేపట్టినట్లు సర్పంచి బిజ్జ స్వామి తెలిపారు, సీసీ రోడ్లు నాణ్యత, మన్నికతో చెప్పటాల్సిందిగా నిర్వాహకులకు సూచనలు సలహాలు చేసినట్లు సర్పంచి పేర్కొన్నారు, సీసీ రోడ్ల ఏర్పాటుతో ప్రజల దీర్ఘకాలిక ఆశయం నెరవేరుతుందని సర్పంచి చెప్పారు, రాకొండ గ్రామాన్ని ప్రజల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. సీసీ రోడ్ల ఏర్పాటుతోపాటు విద్యుత్ దీపాల ఏర్పాటు, పారిశుద్ధ్యం కల్పన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచి బిజ్జ స్వామి వివరించారు.

## మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడుదాం : సర్పంచ్ శైలజ శ్రీశైలం



**ఊర్కొండ, సూర్య న్యూస్ :** మండలంలోని నర్సంపల్లి గ్రామంలో సర్పంచ్ పులిమామిడి శైలజ శ్రీశైలం ఆధ్వర్యంలో సోమవారం నర్సరీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. మొక్కలు పెంచే విధానంలో నాణ్యమైన మట్టి, నాణ్యత కలిగిన మొక్కలు పెంచే విత్తనాలను కొనుగోలు చేసి నాటాలని హరితహారంలో లక్ష్యనికి అనుగుణంగా మొక్కల పెంపుదల చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీ రెడ్డి వెంకట్ రెడ్డి, సాటు నారయ్య, శేఖర్ రెడ్డి, బాలయ్య, లక్ష్మయ్య పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## తెలకపల్లిలో క్రికెట్ పోటీల సంబరాలు : సర్పంచి కొమ్ము చంద్రశేఖర్



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని సోమవారం క్రికెట్ పోటీలను సర్పంచి కొమ్ము చంద్రశేఖర్ ప్రారంభించారు, తెలకపల్లి యూత్ ప్రీమియర్ లీగ్ సీజన్ – ఫోర్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు చేపట్టారు, నిర్వాహకులు లక్ష్మణ్, అనిల్ హర్షద్, మల్లేష్ గౌడ్, రాజు మల్లేష్ తదితరులు ఏర్పాటు పర్యవేక్షంచారు, 9 టీంలు పాల్గొన్నాయి, గ్రామస్థాయిలో చేపట్టిన క్రికెట్ పోటీలు యువత కేరింతల మధ్య రసవతారంగా జరుగుతున్నాయి, పోటీలు అనంతరం విజేతలకు విన్నర్స్ రన్నర్స్ బహుమతులు అందజేయన్నట్టు వారు పేర్కొన్నారు.

## తాగునీటి సమస్య తీర్చిన సర్పంచ్



**కోడేరు, సూర్యన్యూస్:** మండల పరిధిలోని ఎర్రన్న బావి తండా లో గత కొన్నేళ్లుగా తాగునీటి సమస్య విపరీతంగా ఉండేది. అయితే ఇట్టి సమస్యకు ఎర్రన్న బావి తండా సర్పంచ్ కేతావత్ చంద్రకళ రాజు నాయక్ శాశ్వత పరిష్కార దిశగా త్రాగునీటి బోరు వేయించారు. దీంతో ఎన్నో ఏళ్లుగా సమస్యగా ఉన్న ఎర్రన్న బావి, మూలమడత తండా, వడ్త్యాతండాలలో త్రాగు నీరు అందించేందుకు సమస్య పరిష్కారమైందని వారు తెలిపారు. త్రాగునీటి సమస్య పరిష్కారంలో సహకరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు , మైలారం మాజీ సర్పంచ్ వేణుగోపాలరావు ల సహకారంతో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందనీ ఎర్రన్న బావి తండా సర్పంచ్ కేతావత్ చంద్రకళ రాజు నాయక్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకొస్తామని వారు అన్నారు. త్రాగునీటి నూతన బోరు వేయించినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వి. లక్ష్మ, వార్డు మెంబర్లు లక్ష్మణ్ నాయక్, శాంతమ్మ, రూప్లి, గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మిస్ట్రీలో అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఈ నారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో 55% మార్కులతో పాసై ఉండాలని అలాగే నెట్, సెట్, పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు ఈనెల 7న వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 8 న ఎంపిక పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు.

# వాడి వేడిగా కొనసాగిన అఖిలపక్ష పార్టీల సమావేశం

### - 2019 ఓటరు జాబితా ప్రకారం జాబితా సరి చేయాలి

### - అఖిలపక్ష పార్టీల నాయకుల సూచన





**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపాలిటీ ఓటర్ జాబితా పై వివిధ పార్టీల అఖిలపక్ష పార్టీల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ శశిధర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ రెండో సాధారణ ఎన్నికల సందర్భంగా ,ఓటరు జాబితా మరియు పోలింగ్ బూతులు జాబితా జనవరి 1న ప్రదర్శించడం జరిగినది. దీనిపై ఈనెల 9వ తేదీ వరకు మార్పులు చేర్పులకు అనగా ఒక వారు నుంచి మరొక వార్డుకు మార్పు చేసే అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. గత పార్లమెంటు ఎన్నికల్లో 2019 రెవెన్యూ వారు వార్డులో వారిగా ఉన్న ఓటర్ జాబితాను, మొత్తం ఓట్లను కలపడం జరిగిందని తెలిపారు. టిఆర్ఎస్ నాయకులు స్పందిస్తూ.. ప్రస్తుతం ఓటర్ల జాబితా గందరగోళంగా ఉన్నదని, కావున ప్రస్తుతం 2019లో ఉన్న ఓటరు జాబితా ప్రకారము ప్రస్తుతం ఉన్న ఓటరు జాబితా ఆయన సరి చూసి, ఓటర్ జాబితాను సరిచేయాలని సూచించారు. ఒకరి ఇంట్లో మరో ముగ్గురు కొత్త ఓటర్లు వచ్చి చేరారని బిజెపి నాయకులు ఆరోపించారు .ఓటరు జాబితా విభజన ఏ విధంగా చేసినారో ప్రస్తుతం అని ప్రశ్నించారు ,స్పందించిన కమిషనర్ ఇదివరకు చేసిన వార్డు ప్రకారం ఒక రోడ్డును బార్డర్గా ,ఒకవైపు ఒక వార్డులుగా గతంలో చేసిన మాదిరిగా ఉందని తెలిపారు .ఇంటి నెంబర్ ప్రకారంగా రూపొందించినట్లు ఆయన తెలిపారు .ప్రతి ఇంటిని ఓటర్ ను పరిశీలించి సవరణ చేయలేదని వివిధ పార్టీల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర గ్రామాల ఓటర్లు కూడా మున్సిపాలిటీలో వివిధ వార్డులో ప్రత్యక్షమైనట్లు కొందరు మున్సిపల్ కమిషనర్ దృష్టికి కి తీసుకొచ్చారు. స్పందించిన కమిషనర్ రెండు రోజుల్లో ఓటరు జాబితా పూర్తిగా సరి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నుండి రవికుమార్ యాదవ్, జానకి రాములు, బిజెపి పార్టీ నుండి సూరి, ఆనంద్ ,కాంగ్రెస్ పార్టీ నుండి నలగొండ శ్రీనివాసులు, తులసిరాజు, సిపిఎం పార్టీ నుండి రాజు,


రవికుమార్ యాదవ్


నల్లగొండ శ్రీనివాసులు

సిపిఐ పార్టీ నుండి నరసింహ శెట్టి ,సిపిఐ ఎంఎల్ పార్టీ నుండి ప్రసాద్ ,ఎంఐఎం పార్టీ నుండి నిరంజన్ ,మాజీ వార్డ్ మెంబర్లు, వార్డు ప్రముఖులు, మున్సిపల్ మేనేజర్ అశోక్ కుమార్, ఇబ్బంది, పాల్గొన్నారు.

గతంలోని ఓటరు జాబితాను పరిగణలోకి తీసుకోవాలిc ప్రస్తుతం ఓటర్ జాబితా గందరగోళంగా ఉన్నది కావున 2019 ఓటరు జాబితాను పరిగణలోకి తీసుకొని ప్రస్తుత జాబితాతో సరిచేయాలని సూచన. బి రవికుమార్ యాదవ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు. ఇదివరకు మాదిరి వార్డులను పరిశీలించాలి. ఇదివరకు వార్డుల వారీగా ఉన్న ఓటర్ జాబితా పరిశీలించి, ప్రస్తుత జాబితాను సవరించాలి. నల్లగొండ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు. వార్డుల వారీగా పరిశీలన చేయాలి. పట్టణంలోని వివిధ వార్డులలో వార్డుల వారీగా ప్రతి ఇంటిని ఓటర్లను పరిశీలించి సరి చేయాలి. బి ఆనంద్, బిజెపి పట్టణ నాయకులు.

# ఉపాధ్యాయుల సంక్షమమే పీఆర్టీయూ ధ్యేయం

### - పీఆర్టీయూ మండల అధ్యక్షులు ఢీ.శేఖర్





**కృష్ణ సూర్యన్యూస్:** సర్కార్ బడుల ఉపాధ్యాయుల సంక్షమమే పీఆర్టీయూటీఎస్ సంఘం ధ్యేయమని పీఆర్టీయూ మండల అధ్యక్షులు ఢీ.శేఖర్ అన్నారు. మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని తహశీల్దార్ శ్రీనివాస్ ,ఎంపీడీవో కార్యాలయాల్లో విజయలక్ష్మి పోలీస్ స్టేషన్ లో ఎస్సై నవీద్, మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్ నిజాముద్దీన్,మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ పెద్దన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జిల్లా రాష్ట్ర సంఘం సభ్యులు ఆధ్వర్యంలో పీఆర్టీయూటీఎస్ సంఘం నూతన సంవత్సర 2026 సందర్భంగా క్యాలెండర్, టేబుల్ క్యాలండర్లు ఆవిష్కరించారు. అదేవిధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖలకు క్యాలెండర్, టేబుల్ క్యాలండర్లను అందజేశారు. ఆనంతరం 2026 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీఆర్టీయూటీఎస్ మండల అధ్యక్షులు దండు శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలపై పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఇప్పటి వరకు 6 డీఎ లు,కొత్త పీఆర్సీ, బిల్లులు మంజూరు,ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయుల డబ్బులు మంజూరు చేయకుండా ఇబ్బందులు పెడుతుశీదన్నారు. ఇది మంచి పరిణామం కాదని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రధాన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఒక వైపు ఉపాధ్యాయులు ప్రభుత్వ బడుల బలోపేతానికి శక్తి వంచన లేకుండా నిరంతరం కృషి చేస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, కిషోర్ కుమార్, పీఆర్టీయూటీఎస్ కృష్ణ మండల అధ్యక్షులు దశీడు శేఖర్, ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, గౌరవ అధ్యక్షులు యన్ శివరాజ్, అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు తిరుమల రావు జిల్లా కార్యదర్శి విరుపాక్షప్ప,కార్యవర్గ సభ్యులు పి శ్రీనివాసులు, అర్జున్, చంద్ర శేఖర్, ఆనంద, పి రాఘవేంద్ర,జి నాగరాజు, రంగారావు, సుష్మ, ఋషిక, రేణుక, అర్చన,రేణుక దేవి, లక్ష్మ, భారతి, రవికుమార్, ఆస్మా నిశాత్, జ్యోతి, శిరీష,సోఫి తదితరులు పాల్గొన్నారు.

# తండల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### - సర్పంచ్ జరుప్లా లక్ష్మణ్ నాయక్

**బాలానగర్ సూర్య :** ఎన్నికల్లో ప్రజలకు ఇచిన్న మాట ప్రకారం తండాలో అన్ని మౌలిక వసతులు కల్పించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చింతకుంట తాండ సర్పంచ్ జరుప్లా లక్ష్మణ్ నాయక్ తెలిపారు. సోమవారం గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రకుంట తండాలో పర్యటించి తాండ వాసులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు, సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం తండాలో తాగునీటి సమస్య సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ కనీస వసతుల కల్పనకు కృషి చేస్తానని తండల్లో అన్ని అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శ గ్రామంగా మార్చేందుకు తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గీత శ్రీకాంత్, వార్డు సభ్యులు లింగ్యా, గోవిందు నాయక్, ఎస్, రవీందర్ నాయక్, రమేశ్ నాయక్, నర్సింహా నాయక్, బాలు నాయక్, భాస్కర్ ఎస్, మధు, సురేష్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



## వార్డు సమస్యలపై గ్రామసభలో వినతి పత్రం అందజేత



**ఉప్పునుంతల సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని రాయిచేడు గ్రామంలో సోమవారం నిర్వహించిన తొలి గ్రామసభలో ఎనిమిదో వార్డు సభ్యురాలు ఎత్తపు గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె తన వార్డులో పర్యటించి ప్రజలతో చర్చల ద్వారా గుర్తించిన ఎనిమిది ప్రధాన సమస్యలను సమగ్రంగా పొందుపరిచిన వినతి పత్రాన్ని సిద్ధం చేశారు.గ్రామసభ ముగిసిన అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గ్రామ ప్రజల సమక్షంలో ఆ వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్‌లకు అధికారికంగా అందజేశారు. వార్డులో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి, త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఎత్తపు గీత మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలకు న్యాయం జరిగేలా పాలనా వ్యవస్థ మరింత చురుకుగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

## తుర్కలపల్లి గుట్టను కాపాడాలని కలెక్టర్ కు వినతి.





**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని పంజుగుల రెవిన్యూ, తుర్కలపల్లి గ్రామపంచాయతీకి చెందిన సర్వేనెంబర్ 522లో 50 ఎకరాలలో ఉన్న గుట్టను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరుతూ తుర్కలపల్లి గ్రామ సర్పంచ్ వంగూరి లత శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వార్డు సభ్యులు, గ్రామస్తులతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. 60 సంవత్సరాల నుండి రైతులు, కూలీలు, గొర్రెల కాపరులకు ఈ గుట్ట ఎంతో జీవనాధారంగా ఉందని తెలిపారు, గుట్టను కాపాడుకుంటూ జీవనాధారం పొందుతున్నామని గుట్టను ఇతరులకు కేటాయించడం సరైంది కాదని వారు మండిపడ్డారు, మా గ్రామ పంచాయతీ గ్రామ కంఠం భూమిని ఇతరులకు కేటాయిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఆమరణ నిరాహార దీక్ష కైనా పూనుకుంటామని సర్పంచ్ వంగూరి లతా శేఖర్ రెడ్డి హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రామచద్రయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు వెంకటయ్య గౌడ్, రమేష్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## గద్వాల్ జిల్లాకు నూతన రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నరేష్



**గద్వాల్ సూర్య ప్రతినిధి :** జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ శాఖకు నూతన రిజర్వ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన గోరంట్ల నరేష్, జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్., ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాచకొండ కమిషనరేట్‌లో ఆర్ఎస్ఐగా విధులు నిర్వహించిన నరేష్ ఇటీవల పదోన్నతి పొంది జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు రిజర్వ్ ఇన్స్పెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన ఆర్.ఐ. నరేష్ జిల్లా ఎస్పీకి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి పొందిన నరేష్‌కు ఎస్పీ గారు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఉద్యోగ జీవితంలో పదోన్నతి అనేది గౌరవంతో పాటు మరింత బాధ్యతను తీసుకువస్తుందని పేర్కొన్న ఎస్పీ, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పోలీస్ శాఖ ప్రతిష్టను నిలబెట్టే విధంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

## పేటలో ఎస్సీ వార్డుల సంఖ్య పెంచాలి



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** నారాయణపేట మున్సిపాలిటీలో ఎస్సీ వార్డుల సంఖ్య పెంచాలని కోరుతూ సోమవారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.పట్టణంలో గత 50 ఏళ్ల నుంచి కేవలం ఎస్సీ రిజర్వ్ గా కేవలం రెండు వార్డులను మాత్రమే కేటాయిస్తున్నారని అన్నారు. పట్టణంలో ఎస్సీల జనాభా పెరిగిన వార్డులను పెంచడం లేదన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా ఈ ఎన్నికల్లోనే ఎస్సీ వార్డులను పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి శరణప్ప,మాజీ కౌన్సిలర్ లు సూర్యకాంత్,విజయలక్ష్మి,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేసినపుడే అభివృద్ధి సాధ్యం : ఎంపీడీవో చంద్రశేఖర్

### - గ్రామాల అభివృద్ధితోనే దేశం పురోభివృద్ధి : తాహసిల్దార్ వెంకటేష్



**లింగాల, మేజర్ న్యూస్:** అంకిత భావంతో పనిచేసినప్పుడే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్‌లతో సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, ఉపసర్పంచ్‌గా ఎన్నికైన వారు సభకు పరిచయం చేసుకుంటూ గ్రామాలలో తాము చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామానికి సేవలు అందించడమనేది ఒకఅదృష్టమని అన్నారు. ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని తమ ప్రతినిధిగా ఎన్నుకుంటారని, వారి ఆశలను ఒమ్ముచేయకుండా పనిచేసినపుడే వారి హృదయాలలో చిరస్థాయిగా నిలుస్తారని అన్నారు. గ్రామాభివృద్ధి కోసం చిత్త శుద్ధితో పనిచేయాలన్నారు. గ్రామంలోనే ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను పారదర్శకంగా వినియోగించుకొని గ్రామాభివృద్ధిలో అందరిని భాగస్వాములను చేయాలన్నారు. గ్రామస్తులు, ముఖ్యంగా యువకులు, విద్యార్థులతో కలిసి శ్రమదాన కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలన్నారు. పచ్చదనం, పారిశుద్ధ్యం,విధి లైట్లు, త్రాగునీరు, తదితర వాటిపై ప్రత్యేకదృష్టిని కేంద్రీకరించాలన్నారు. తాహసిల్దార్ వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధితోనే దేశం పురోభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామాభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ తీసుకొచ్చిన నూతన పంచాయతీ రాజ్ చట్టాన్ని పూర్తిగా అవగాహన పరుచుకోవాలన్నారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే ఆశించిన మేర అభివృద్ధి సాధించగలమని విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలు విజయవంతం కావడంలో గ్రామ సర్పంచ్ పాత్ర ప్రధానమైనదని ఈ విషయంలో పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సర్పంచులు, ఉపసర్పంచులు ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ గ్రామ అభివృద్ధికి దోహదపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాముడు, ఈజీఎస్ ఎపివో ఇమామ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం – జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వల్ల గానీ, ఇతర ఏవిధమైన వేధింపుల వల్ల గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే భయపడకుండా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు నిరంతరం పనిచేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడవద్దని, గృహహింసకు గురైన వారు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చట్టప్రకారం ఖచ్చితమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కళాశాలలు, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్లు, గ్రామాలు, కాలనీల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌కు గురైనప్పుడు, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల్లో వేధింపులకు గురైనప్పుడు, అలాగే బాలికలపై లైంగిక వేధింపులు జరిగినప్పుడు వెంటనే షీ టీమ్ పోలీసులను సంప్రదిస్తే సత్వర న్యాయం అందిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మహిళలు సోషల్ మీడియా అయిన ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వంటివి వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఫొటోలు, వీడియోలు పోస్టు చేసే వేళ వ్యక్తిగత భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. నేరుగా ఫిర్యాదు చేయలేని వారు షీ టీమ్ ఫోన్ నెంబర్ 8712670398 కు లేదా డయల్ 100 కుసమాచారం అందించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి, నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

## ఐజ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి : అఖిలపక్ష కమిటీ డిమాండ్

### - జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలోని ఎస్సీ, బీసీ బాలుర వసతి గృహాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐజ అఖిలపక్ష కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ గారిని కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఐజలోని ఎస్సీ మరియు బీసీ బాలుర హాస్టల్ భవనాలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవనాలు కళావిహీనంగా తయారవ్వడమే కాకుండా, కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో విద్యార్థి సంఘాలు, హాస్టల్ వార్డెన్లు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం శోచనీయమన్నారు. అఖిలపక్ష కమిటీ ప్రధాన డిమాండ్లు ఇవి భవనానికి వెంటనే మైనర్ రిపేర్లు చేయించి, రంగులు (పెయింటింగ్) వేయించాలి. శిథిలావస్థలో ఉన్న భవనానికి మరమ్మతులు చేపట్టి, పెయింటింగ్ వేయించాలి. బీసీ హాస్టల్ విద్యార్థుల నీటి అవసరాల కోసం వెంటనే ఒక కొత్త బోర్ పాయింట్‌ను మంజూరు చేయాలి. ప్రభుత్వం స్పందించి విద్యార్థుల దీనస్థితిని దృష్టిలో ఉంచుకొని, యుద్ధ ప్రాతిపదికన ఈ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు నగరదొడ్డి వెంకట రాములు, దండోరా ఆంజనేయులు, కురవ పల్లయ్య, మాచర్ల ప్రకాష్, ఏ క్లాస్ పురం ప్రసాద్, మార్లబీడు వీరేష్, ఒబులోనుపల్లి జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే. జయరాములు కుటుంబ సభ్యులు



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** వనపర్తిలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు తమ తండ్రి పేరును పెట్టడం గర్వించదగ్గ విషయమని మాజీ ఎమ్మెల్యే.జయరాములు కూతురు కవిత, కుమారుడు వశిష్టలు వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.తమ తండ్రి జయరాములు వనపర్తి ఎమ్మెల్యేగా నియోజకవర్గంకు ఎంతో సేవ చేశారని, గతంలో ఎంతోమంది ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా నియోజకవర్గంలో ఉన్న మా నాన్నగారి పేరును ప్రస్తావించలేదని..నేడు మీరు మా నాన్నగారి సేవలను గుర్తించి ఆయన పేరును ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు పెట్టడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.ఈ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యేనీ శాలువాలతో సత్కరించారు.

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ని సన్మానించిన గౌడ సంఘం నాయకులు..



**వెల్దండ. సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కో ట్ర గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు సోమవారం ఐక్యత పౌండేషన్ చైర్మన్ టాస్క్ సివోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని ఐక్యత పౌండేషన్ కార్యాలయం వద్ద ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన గౌడ సంఘం నాయకులు శాలువల తో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ గౌడ సంఘం తాలూకా ఉపాధ్యక్షుడు నాగరాజుగౌడ్. మాజీ ఎంపీటీసీ నీరటి రాములు. గౌడ సంఘం నాయకులు అంజయ్య గౌడు. మల్లేష్ గౌడ్. అల్లాజి గౌడ్. అశోక్ గౌడ్, దశరథం గౌడ్. నరసింహ గౌడ్. వెంకటయ్య గౌడ్ . జంగయ్య గౌడ్. చిట్టి .లక్ష్మమ్మ. తదితరులు ఉన్నారు.

## శివ భక్తులకు దీక్ష వస్త్రాల వితరణ



**సూర్య మేజర్ న్యూస్:** చిన్నంబావి మండలంలోని పెద్ద దగడ గ్రామంలో శివ దీక్ష చేసే శివ భక్తులకు వస్త్రాలను గ్రామానికి చెందిన చనమోని మహేష్ యాదవ్ అందజేశారు. గ్రామానికి చెందిన 30 మంది శివ భక్తులు శివదీక్ష చేపట్టిన సందర్భంగా వారికి దీక్ష వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శివ భక్తులు వస్త్రాలను అందించిన మహేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో హిందూ ధర్మం, హైందవ ధర్మం, సనాతన ధర్మం కోసం పాటుపడడమే కాక దైవం పై ప్రజల్లో భక్తి పెరగాలని ఉద్దేశంతో ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు ఈ సందర్భంగా మహేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ భక్తులు బిచ్చలయ్య, గోదా వెంకటేశ్వర్లు, యుగంధర్ గౌడ్, సహదేవుడు, కృష్ణయ్య తదితర శివ భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆరోగ్య పోషణ దినోత్సవం



**సూర్య మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద దగడ గ్రామంలోనీ అంగన్‌వాడీ కేంద్రం-1లో గ్రామ ఆరోగ్య పోషణ దినోత్సవం (విహెచ్ఎన్డి) మరియు (ఏఎల్ఎమ్ఎస్ సి)(అంగన్వాడి లెవల్ మానిటరింగ్ అండ్ సపోర్ట్ కమిటీ సమావేశం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కల్పించారు.?పౌష్టికాహార పంపిణీ లబ్ధిదారులకు ఒక పూట భోజనంతో పాటు,టీహెచ్ఆర్(టేక్ హోమ్ రేషన్) కింద పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లక్ష్మ మాట్లాడుతూ గర్భిణులు,బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చిన్నారుల ఎదుగుదల కోసం అందించే పౌష్టికాహారం ప్రాముఖ్యతను వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉడుత భాస్కర్, ముఖ్య అతిథులుగా పాల్గొనీ ఏఎల్ఎంఎస్ సి కమిటీ సభ్యులు కేంద్రం పనితీరును, అందుతున్న సేవలను సమీక్షించి ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం గర్భిణులు మరియు శిశువుల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉడుత భాస్కర్ వీరితో పాటు పంచాయతీ కార్యదర్శి, రాజ గౌడ్, వార్డు మెంబర్ మధు గౌడ్, ప్రకాష్,అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మ, ఉషారాణి ,, ,అమూల్య,గర్భిణులు, బాలింతలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్నేహితుని అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండల కేంద్రానికి చెందిన మోర కేశవులు అకాల మరణం చెందడంతో ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పదో తరగతి స్నేహితులు,అంత్యక్రియల కోసం అందరూ కలిసి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## జేకే ట్రస్ట్ చేయూత



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని జై ట్రస్ట్ పేద ప్రజలకు చేయూత నందిస్తుంది.ఇటీవల మండల కేంద్రానికి చెందిన శాంతమ్మ మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న జై టెస్ట్ చైర్మన్,మాజీ ఏఎంసీ చైర్మన్ నరసింహ చారి సోమవారం శాంతమ్మ కుటుంబ సభ్యులకు 25కేజీల బియ్యం,రూ.5వేలను ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పుట్టి అంజయ్య,శ్రీను,తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చండీహోమం



**నవాబుపేట్ సూర్యన్యూస్:** మండలంలోని పర్వతాపూర్ మైసమ్మ బ్రహ్మోత్సవాలు (జాతర)ఘనంగా కొనసాగుతున్నాయి.బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,సర్పంచ్ బాలయ్య, ఈవో నరసింహులుల ఆధ్వర్యంలో, ఆలయంలో రుత్విక్ వర్ణము,మంటప మండల దేవతస్థాపనము, పుణ్యహావాచనము, అగ్నిస్థాపనము, చండీహోమంను వేద పండితులు శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు. హోమం పూర్ణాహుతి అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదం,అన్నదానం వితరణ,రాత్రి అఖండ భజన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబేద్కర్,ఆలయ పాలకమండలి సభ్యులు, వార్డు సభ్యులు, మాజీ చైర్మన్లు వెంకట్ రెడ్డి, గోపాల్, కృష్ణయ్య, మైనుద్దీన్, వీరాంజనేయులు, నారాయణరెడ్డి, బక్క బాలయ్య,రాజు,ఆలయ సిబ్బంది గోపాల్,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అచ్చంపేట పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో మాడేలశ్వర స్వామి ఉత్సవాలు.



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో సోమవారం మడలేశ్వరం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఊరేగింపు అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కౌన్సిలర్లు మరియు ఉమామహేశ్వర దేవస్థానం పాలకమండలి సభ్యులు వాడకట్టు వినోద్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ నాగరాజు పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సూర్య మేజర్న్యూస్:** చిన్నంబావి మండలం వెలగొండ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగరాజు కిడ్నీ సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ లోనీ వెల్నెస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్ అందుబాటులో లేకపోవడంతో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగారి శ్రీనుకు సమాచారాన్ని అందించాడు. వెంటనే వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించమని తెలపడంతో వెంటనే వెళ్ళి నాగరాజు ను పరామర్శించి, ఆయన కుటుంబానికి 50,000 ఆర్థిక సహాయం అందచేసారు. రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు, మరియు కళ్యాణ్ కుమార్ అండగా ఉంటారు అని ధైర్యం చెప్పడం జరిగింది. పరామర్శించిన వారిలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గువ్వల రామక్రిష్ణ, గూడెం సుధాకర్, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్ ఉన్నారు.

## ఉప్పునుంతల సామాజిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది పనితీరుపై సమీక్ష



**ఉప్పునుంతల సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రము (జనజ) లో వైద్యాధికారి డాక్టర్ వాణి ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వాణి మాట్లాడుతూ, ఆసుపత్రి సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, దురుసు ప్రవర్తనకు తావు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అలాగే ప్రతి సిబ్బంది విధులకు క్రమం తప్పకుండా హాజరుకావాలని, విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజలకు నమ్మకం పెరగాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో నర్సింగ్ ఆఫీసర్లు సుశీలతో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## హత్యకు గురైన యువకుడి భౌతికకాయాన్ని సందర్శించిన బాసు హనుమంతు నాయుడు



**గట్టు సూర్య న్యూస్ :** సోమవారం గద్వాల నియోజకవర్గం గట్టు మండలం లి మాచర్ల గ్రామ శివారు ఫారెస్ట్ లో బల్గెర గ్రామానికి చెందిన ఖయూన్ దారుణ హత్యకు గురై మృతి చెందాడు. విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి వెళ్లి,ఆయన భౌతికకాయానికి సందర్శించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా హత్య కేసును ముమ్మరంగా దర్యాప్తు చేసి,నిందితులను కఠినంగా శిక్షంచాలని స్థానిక సీఐ,ఎస్ఐ ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలతోనే రాష్ట్రంలో హత్యలు ఎక్కువ అయ్యాయని,రాష్ట్రానికి హోంమంత్రి లేకపోవడంతో శాంతిభద్రతలు అగమ్యగోచరంగా మారాయని బాసు హనుమంతు నాయుడు విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వానంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీకే చెందిన సీనియర్ నేత,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొనడం ప్రభుత్వ పాలన దయనీయ స్థితికి నిదర్శనమన్నారు. తక్షణమే హోంమంత్రిని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు. వీరి వెంట,బల్గెర సర్పంచ్ సాకి డేవిడ్,నూర్ పాషా,బాసు గోపాల్,సామెలు,లోకేష్,రాజు,వీరేష్,నాగేష్,నరసింహులు మరియు తదితరులు ఉన్నారు.

## ఈనెల 28న అచ్చంపేట నల్లమల్లలో నాగర్ కర్నూల్ జిల్లా మూడవ మహాసభలు.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలను ఈనెల 28న అచ్చంపేట నల్లమల్ల ప్రాంతంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా హౌడ్ హాక్ కమిటీ కన్వీనర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు దూమర్ల భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కో-కన్వీనర్ డాక్టర్ బండి విజయకుమార్, మహబూబ్నగర్ జిల్లా జాతీయ కౌన్సిల్ సభ్యులు _, ఉమామహేశ్వరరావు, జిల్లా కో- కన్వీనర్ చారగొండ బాలకృష్ణ, శివ, రవికాంత్, పద్మనాభరావు, నాగన్న, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో రైతు మృతి.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోని దేవులతాండలో విషాదం నెలకొంది సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లిన రైతు సభావత్ కిషన్ నాయక్ పాము కాటుకు గురై మృతి చెందారు. కిషన్ మృతితో కుటుంబ సభ్యుల రోదనలతో తండాలో మిన్నంటాయి. ప్రభుత్వం స్పందించి మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించే ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రజావాణికి 31 ఫిర్యాదులు

## సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతతో పనిచేయాలి. జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్,




**నాగర్ కర్నూల్, సూర్య న్యూస్:** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి. అమరేందర్ స్వీకరించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 31 ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్(రెవిన్యూ ) పి అమరేందర్, మాట్లాడుతూ వివిధ శాఖల పరిధిలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందజేస్తున్న వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ కలెక్టరేట్ విభాగాల సుపరిండెంట్లు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## ప్రజావాణికి 22 ఫిర్యాదులు.



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరిం చాలని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను అధికారులకు సూచిం చారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 22 ఫిర్యాదు లు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యా దులను పెండింగ్ లో పెట్ట కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమ స్యలను సత్వరమే పరిష్కరిం చాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

## ప్రజావాణికి 90 ఫిర్యాదులు



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మీటింగ్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 90 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశం లో జడ్.పి సి.ఈ.ఓ వెంకట రెడ్డి,డి.ఆర్.డి.ఓ నర్సింహులు,ఆర్.డి.ఓ నవీన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# PRTU TS 2026 క్యాలెండర్ ఆవిష్కరణ....



**నర్వ సూర్య న్యూస్:** నర్వ మండలంలో PRTU TS 2026 క్యాలెండర్ సోమవారం రోజు ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్వ మండల ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ రామ్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జి కృష్ణారెడ్డి,నర్వ కాంప్లెక్స్ జిహెచ్ఎం సునీత మేడం నర్వ మండల పిఆర్టియు అధ్యక్షులు సూరం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి హరీష్, గౌరవాధ్యక్షులు రాఘవ రెడ్డి, పిఆర్టియు మండల అసోసియేట్ అధ్యక్ష మల్లేష్, జిల్లా కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, పిఆర్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఉస్మాన్, పిఆర్టియు సీనియర్ నాయకులు మధుసూదన్, దామోదర్ రెడ్డి, విజయ్ కుమార్, నరేష్ కుమార్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# సిపిఐ ఆధ్వర్యంలో ట్రంప్ దిష్టిబొమ్మ దహనం




**సూర్య, వనపర్తిప్రతినిధి:** వెనుజుల అధ్యక్షుడు మధురో దంపతులను అరెస్టు చేసి అమెరికాలో నిర్బంధించటంపై సిపిఐ వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి అంబేద్కర్ చౌక్ లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని,మధుర దంపతులను వెంటనే విడుదల చేయాలని, ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండించాలని సిపిఐ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కమిటీ అధ్యక్షుడు రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరామ్ మాట్లాడుతూ వెనిజులా దేశ అధ్యక్షుడు మధుర దంపతులను అరెస్టు చేయటం అప్రజాస్వామికమని సిపిఐ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.ప్రపంచ దేశాలు డోనాల్డ్ ట్రంప్ చర్యను ఖండించాలని కోరారు.వెనిజులా చమురు నిక్షేపాలను కొల్లగొట్టేందుకే వారిని అరెస్టు చేయటం నీచం హేయమన్నారు.ట్రంపు నిరంకుశ పోకడలను ఐక్యరాజ్యసమితి అదుపు చేయాలన్నారు.మధుర దంపతులను స్వచ్ఛందంగా విడుదల చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అమెరికా సామ్రాజ్యవాదానికి ఎన్ని దేశాల ప్రజలు బలికావాలో అర్థం కావటం లేదన్నారు.అమెరికా దేశ ప్రజల నుంచి చీత్కారాలు ఎదుర్కొంటున్న ట్రంప్ దానిని కప్పిపెట్టేందుకు ఇలాంటి మూర్ఖపు పోకడలు ఎంచుకున్నారని ప్రజల నుంచి తగిన గుణపాఠం తప్పదు అన్నారు.ఇప్పుడు వెనిజులా మరో మూడు దేశాలను ఆక్రమించేందుకు ట్రంప్ కుట్ర చేస్తున్నాడని వార్తలు వస్తున్నాయన్నారు.వెనిజులా తీరుకు గుణపాఠం చెబితేనే అతని దూకుడు తగ్గుతుందన్నారు. ప్రపంచ శాంతి బహుమతి కావాలని కలలు కంటున్న ట్రంప్, ప్రజాస్వామికంగా ఇతర దేశాలను ఆక్రమించి ప్రపంచ యుద్ధాలకు నాంది పలుకుతున్నాడని విమర్శించారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మాజీ సర్పంచ్ కళావతమ్మ, శ్రీరామ్, చిన్న కుర్మయ్య, జయమ్మ, రమణ, కృష్ణ, జ్యోతి ,రూప, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# కురుమూర్తిరాయ ఎత్తిపోతల పథకం ద్వారారైతులకు నీటి విడుదల



**మదనాపురం సూర్య:** మదనాపురం మండలం దుప్పల్లి శివారులోని శ్రీ కురుమూర్తిరాయ ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు యాసంగి పంటకు నారుమడులు పోసుకోవడానికి దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం శ్రీశ్రీశ్రీ కురుమూర్తి రాయ ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు యాసంగి పంట కోసం లిఫ్ట్ చైర్మన్ యం రాజవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మదనపురం మండల మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ దేవరకద్ర మార్కెట్ యార్డ్ చైర్మన్ కథలప్ప ముఖ్య అతిథులుగా హాజరై నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతులకు సకాలంలో సాగునీటిని అందిస్తున్న ఎమ్మెల్యే జియంఆర్ నేడు రైతుల హృదయాల్లో పదిలంగా నిలిచిపోయాడన్నారు. అదేవిధంగా నాలుగు గ్రామాల రైతులకు ఈలిఫ్ట్ ఒక వరమన్నారు. రైతులకు సంబంధించిన ప్రతి విషయంలో అన్నివిధాలుగా అండదండలందిస్తున్న ఎంఎల్ఏ జియంఆర్ కు రైతుల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మండల కో ఆర్డినేటర్ చుక్క మహేష్, వడ్డే రాములు ,సర్పంచులు సుజాత నాగరాజు, శారద రామకృష్ణ, నాగరాజు గౌడ్, అంజద్ అలీ, బాబు నాయక్, సీతారాం నాయక్, కురుమన్న, రాజేష్, ఉప సర్పంచులు, మండల నాయకులు, లిఫ్ట్ కమిటీ సభ్యులు అన్ని గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శక ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలి

## - అఖిలపక్ష నాయకులతో కమిషనర్ సమావేశం

## - ఓటర్ల ముసాయిదా జాబితాపై అభ్యంతరాల స్వీకరణ





**ఐజ సూర్యన్యూస్:** రాబోయే రెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికల ప్రణాళికలో భాగంగా, ఓటర్ల ముసాయిదా జాబితాపై అభ్యంతరాలను తెలియజేయడానికి మున్సిపల్ కమిషనర్ సీహెచ్. సైదులు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సోమవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల జాబితా అత్యంత కీలకమని పేర్కొన్నారు. వార్డుల వారీగా ప్రకటించిన ఓటర్ల ముసాయిదా జాబితాను నాయకులు క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. జాబితాలో ఏవైనా పొరపాట్లు ఉన్నా, అభ్యంతరాలు ఉన్నా లేదా మార్పులు చేర్పులు అవసరమైనా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అశోక్ కుమార్ రెడ్డి , ఉన్నత శ్రేణి సహాయకులు (సీనియర్ అసిస్టెంట్) లక్ష్మన్న, పట్టణ ప్రణాళికా విభాగం అధికారి సాత్విక్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా అభ్యంతరాలపై రాజకీయ నాయకులతో సమావేశం

## - మక్తల్ మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్



**మక్తల్ సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మక్తల్ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్ జాబితా పై అభ్యంతరాలు సూచనలు ఇతర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.మున్సిపల్ ఎన్నికల ఓటర్ జాబితా తయారీ సవరణలు అభ్యంతరాల స్వీకరణ విధానం తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో వోటర్ లిస్టులో తప్పుగా నమోదు అయిన వివరాలపై అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ, సవరణకు అవసరమైన పూర్తి వివరాలను సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా అందిన సూచనలు,వివరాలను పరిశీలించి, నోటిఫికేషన్లో పేర్కొన్న నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టబడతాయని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, మున్సిపల్ మేనేజర్, పట్టణానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కాలెండర్ ఆవిష్కరణ




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ను నారాయణపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. సంపత్ కుమార్ సింగ్, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ ఆదిత్య గౌడ్, సోమ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చి పేద, మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న నర్సింగ్ సిబ్బంది అభినందించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత మంచి వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ బాలాజీ, డా. రాఘవేందర్, మెడిసిన్ హెచ్ ఓ డి నజ్జు, పాథలజీ ఎచ్ ఓ డి సుందరీ దేవీ, నర్సింగ్ సూపరింటెండెంట్ కల్పన, యూనియన్ ప్రెసిడెంట్ కవిత, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి షబ్బీర్, జనరల్ సెక్రెటరీ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ హనుమంతు, విజయ్ కుమార్, ఈసీ మెంబర్స్ అనసూయమ్మ, నారాయణమ్మ, అచ్యుత్ రెడ్డి, పల్లవి, కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ముస్తఫా, దీక్షిత్ , ఆంజనేయులు, వినోద్, పర్వీన్ ,జమున తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** వనపర్తి పట్టణంలోని 15వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ బండారు కృష్ణ వదినమ్మ బండారు యశోద గత మూడు రోజుల క్రితం తుది శ్వాస విడిచారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి.సింగిరెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్,నందిమల్ల అశోక్, ఉంగ్లం తిరుమల్, నాగన్న యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, డానియల్, భాగ్యరాజ్, జోహార్ హుస్సేన్ , సయ్యద్ జమీల్, చిట్యాల రాము, ఆరిఫ్, మందరాము, ఖాదర్, వజ్రాల రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతాపై ప్రజలకు అవగాహన



**నవాబుపేట్ సూర్య న్యూస్:** రోడ్డు భద్రత మాసోత్సవాలు-2026లో భాగంగా మండలంలోని తీగలపల్లిలో ఎస్సై విక్రమ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతాపై సోమవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల్లో తరలించవద్దని, సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి డ్రైవింగ్ చేయరాదని, రోడ్డు భద్రత నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## సదరం శిబిరాల నిర్వహణకు కార్యాలయ స్థల పరిశీలన



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో దివ్యాంగుల కోసం ప్రతినెల నిర్వహించే సదరం శిబిరాల నిర్వహణకు సంబంధించి కార్యాలయ భవన స్థలాన్ని సోమవారం అధికారులు పరిశీలించారు. ఈ పరిశీలనలో అదనపు జిల్లా కలెక్టర్ దేవ సహాయం, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఓబులేష్, పంచాయతీరాజ్ ఈఈ కేంచే విజయ్ కుమార్, ఆసుపత్రి అధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో సదరం శిబిరాలు నిర్వహిస్తున్న గదులు, అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలు, ఫర్నిచర్ సదుపాయాలను పరిశీలించారు. అలాగే ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలోని ఖాళీ గదులు, స్థలాలను కూడా పరిశీలించి అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి కార్యాలయ ఉపసంచాలకులు సీ.జే. వసంత్ కుమార్, కార్యాలయ సూపరింటెండెంట్ మిర్ గాలిబ్ అలీ, డీఆర్డీఓ అధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన ఉండాలి




**మాగనూర్ సూర్య న్యూస్ :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నారాయణపేట జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దీప్తి గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంతకుముందు విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు వాహనదారులు తొడ్డుభద్రతా నియమాలు పాటించి ప్రమాదాలు అరికట్టాలని సూచించారు. అదేవిధంగా ఎస్సై అశోక్ బాబు మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు ఫోన్ మాట్లాడకూడదని ఓవర్ స్పీడ్ నడపకూడదని సీట్ బెల్ట్ పెట్టుకోవాలని మద్యం సేవించి నడుపొద్దని హెల్మెట్ ఖచ్చితంగా ధరించి నిబంధనలు పాటించి క్షమంగా గమ్యం చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మురళీధర్ రెడ్డి, కాలేజీ లెక్చరర్ రామస్వామి, మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, సత్యనారాయణ, ఉపాధ్యాయుల బృందం ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నవ వసంతానికి నాంది విద్యా ప్రగతికి వారధి తపస్ కాలమానిని

**- ఎమ్ఈఓ. ఖాజా అమీరుద్దిన్**




**మక్తల్ సూర్యన్యూస్:** విద్యావనంలో అక్షర సేద్యం చేస్తున్న ఉపాధ్యాయ లోకానికి దిక్సూచిగా, నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టిపియుయస్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ మహోత్సవానికి మక్తల్ మండల విద్యాశాఖ అధికారి ఖాజా అమీరుద్దీన్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగార్జున, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్, జాకీర్ హుస్సేన్, వెంకట్ రాములు, గురుపాదయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి,టిపియుయస్ 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించి,సంఘం యొక్క కార్యదీక్షను ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు.ఈ ఆత్మీయ కార్యక్రమం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవీందర్ మండలం అధ్యక్షులు నర్సిములు, గౌరవ అధ్యక్షులు నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాకేష్, జిల్లా బాద్యులు వెంకట్రాములు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం కేవలం ఒక క్యాలెండర్ ఆవిష్కరణగానే కాకుండా, ఇదొక విద్యా కుటుంబ సమ్మేళనంగా సాగింది. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శులు, ఉపాధ్యక్షులు మండల కన్వీనర్ లు టిపియుయస్ కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొని, రాబోయే ఏడాది ఉపాధ్యాయ లోకానికి శుభప్రదంగా ఉండాలని ఆకాంక్షంచారు.ఈ 2026 క్యాలెండర్, కేవలం తేదీల పట్టిక మాత్రమే కాదు ఉపాధ్యాయుల హక్కుల సాధనలో, విద్యా ప్రమాణాల పెంపులో టి పి యు యస్ వేస్తున్న అడుగులకు, రాబోయే విజయాలకు ఇది ఒక ప్రణాళికా పత్రం అని ఈ కార్యక్రమంలో ఆంజనేయలు, శంకరయ్య,రాములు, వీణ,ప్రసన్న కుమారి, రేణుక, జ్ఞానేశ్వరి, పరంజ్యోతి, సుభాషిణి, మానస, బిందు, నందిని,పుష్పలత, రాజేశ్వరి, ప్రవీణ్,గోపాల్, వెంకటయ్య, రాజంజనేయలు,రాము గౌడ్, నరేంద్ర చారీ, సురేష్,పవర్ధన్,శంకర్, రియాజ్, అంజన్న, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేష్,రవి,దేవేందర్, జైపాల్ రెడ్డి, మహేష్, నర్సిములు, రమేష్, కనకాద్రి, నర్సిములు, వి.నర్సిములు దన్ సింగ్, అంజప్ప, ప్రకాష్, నర్సిములు, జగదీశ్, శివరాజ్ పాల్గొన్నారు.

# తక్కువ ధరలకే నిత్యవసర సరుకులు

**- లింగాలలో సేమ్ క్యాంటీన్ ప్రారంభించిన జిల్లా కోఆర్డినేటర్ పెర్రీ రాయ్**



**లింగాల, సూర్య న్యూస్:** మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండల కేంద్రంలో తక్కువ ధరలకే నిత్యవసర సరుకులు అందించడానికి సెమ్ క్యాంటీన్ ఏర్పాటు సెమ్ జిల్లా కోఆర్డినేటర్ పేర్రీ రాయ్ తెలిపారు. సోమవారం లింగాల మండల కేంద్రంలో సెమ్ క్యాంటీన్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సెమ్ జిల్లా కోఆర్డినేటర్ పెర్రీ రాయ్ మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యవసర సరుకులతో అల్లాడిపోతున్న పేదలకు తక్కువ ధరలకే వస్తువులను విక్రయిస్తున్నామని అన్నారు. సెమ్ క్యాంటీన్ లో 40% రాయితీ తో నిత్యవసర సరుకులు లభించునని వెల్లడించారు. నిరుపేదలకు నిత్యవసర సరుకులు సరసమైన ధరలకు అందించడం తో పాటు వివిధ రూపాలలో వారి కుటుంబాలకు మానవతా దృక్పథంతో సేవ చేయాలనే సంకల్పంతో తమ సంస్థ పనిచేస్తుందని తెలిపారు. అట్టడుగున ఉన్న నిరుపేదల ఉన్నతికి తమ సంస్థ కార్యకలాపాలు దోహదపడుతుందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సెమ్ మండల కోఆర్డినేటర్ సుధాకర్ గౌడ్, ముఖ్య అతిథిగా బుడ్డయ్య, నాగేశ్వర్ రావు, శివ,మల్లయ్య, వివిధ వార్డుల సభ్యులు, మండల మహిళా నాయకులు ఇందిరమ్మ, నిర్వాహకులు జి.శిరీష శంకర్ లు మండల సెమ్ ఇంచార్జులు నాగరాజు,శ్రీకాంత్,సరిత, మనెమ్మ, బాలస్వామీ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవములు ప్రారంభం

**- యువత వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి**

**- లైసెన్స్ లేకుండా హెల్మెట్ లేకుండా ప్రయాణించరాదు**

**- కోడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు**



**కోడేరు, సూర్యన్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కోడేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవములు విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు అధ్యక్షతన ప్రారంభించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవముల కార్యక్రమాల ప్రకారం ప్రతివారం భద్రత అంశము పై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు ఆ క్రమంలో మొదటి వారంలో నేడు కళాశాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నేడు సమాజంలో అత్యధిక ప్రమాదములు వాహనము నడిపేటప్పుడు నిర్లక్ష్య ధోరణి, తగిన సేఫ్టీ మెజర్స్ తీసుకోకపోవడం, అత్యుత్సాహము, వేగవంతమైన డ్రైవింగ్ చేయడం వలన జరుగుతున్నాయని వీటి కనీస నిరోధం కొరకు వాహన వేగ నియంత్రణ, హెల్మెట్ ధరింపు, సూచిక బోర్డులు పాటిస్తే, మద్యం తాగి వాహనము నడపకుండా ఉండడం వలన కొంత ప్రమాదముల నివారణ తప్పించవచ్చని ప్రిన్సిపాల్ భగవేని నరసింహులుఅన్నారు. స్కూల్ జోన్స్ లో, అలాగే దేవాలయ ప్రాంగణ మార్గాలలో, రద్దీ ఎక్కువగా ఉన్న సందర్భంలో కాస్త ఓపికతో డ్రైవింగ్ చేసినట్లయితే గమ్యస్థానం సులువుగా క్షమంగా చేరవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీమతి పద్మావతమ్మ, రమేష్ నాయక్, శ్రీధర్ బాబు ,వెంకట దాస్, బొజ్యా నాయక్, నాగుల్ మీరా, రవి నాయక్, రఫిక్ పాషా , రాముడు కళాశాల జూనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## "బాలికలుఉమహిళల భద్రతే లక్ష్యం : జిల్లా వ్యాప్తంగా షీ టీమ్ ప్రత్యేక అవగాహన"



**ఇటిక్యాల సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లాలో బాలికల భద్రతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని, జిల్లా ఎస్పీటి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గద్వాల్ షీ టీమ్ అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో ఎర్రవల్లిలోని ఏకశిలా ఇంటర్నేషనల్ స్కూల్ లో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, పబ్లిక్ ప్రదేశాలలో ఎదురయ్యే ప్రమాదాలు, వాటిని ఎలా గుర్తించాలి, వాటినుంచి ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు సవివరంగా వివరించారు. బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, స్కూళ్లు, కళాశాలలు వంటి జనసంచార ప్రాంతాల్లో మహిళలను వేధించే వ్యక్తులను గుర్తించడంలో షీ టీమ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. వేధింపులకు గురయ్యే సందర్భంలో విద్యార్థులు ఎటువంటి సంకోచం లేకుండా వెంటనే షీ టీమ్ హెల్ప్‌లైన్ 8712670312 ను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఇట్టి విధముగా కాల్ చేసిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచుతాము అని తెలిపారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, ఇప్పటికే పలువురిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకున్నట్లు షీ టీమ్ తెలిపింది. జిల్లా పోలీస్ శాఖ బాలికలు, మహిళల భద్రత, గౌరవ పరిరక్షణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా విస్తరించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్సై తేజస్విని, హెడ్ కానిస్టేబుల్ శేషన్న, పి.సి.లు హనుమంతు, యశ్వంత్, దివ్య వాణి, ఏకశిలా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ రామాంజనేయులు మరియు స్టాఫ్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం....



**నర్వ సూర్య న్యూస్:** నర్వ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నాఫెడ్ (చీూఖీజుణ) సౌజన్యంతో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర రూ.8,000/-కు కందులు కొనుగోలు చేస్తున్నట్లు అసిస్టెంట్ కలెక్టర్ ప్రణయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్వ ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏపీఎం చంద్రశేఖర్, శాంతోష, యాంకి లలితమ్మ, జయమ్మ, ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డి కృష్ణారెడ్డి, గంగాధర్, గ్రామ సర్పంచ్ టి. హన్మంత్ రెడ్డి, ఉపసర్పంచ్ దండు అజయ్ పాల్గొన్నారు. అలాగే మండల నాయకులు, రైతులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దళారుల జోక్యం లేకుండా నేరుగా ప్రభుత్వ ధరకు కొనుగోలు జరుగుతుండటంతో నర్వ మండల రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది.

సూర్య
www.suryaa.com
మంగళవారం
6 జనవరి 2026

## పిఆర్టీయు క్యాలెండర్ ఆవిష్కరణ....



**నర్వ సూర్య న్యూస్:** నర్వ మండలంలో ప్రోగ్రెస్స్ వ్ రికజ్ణయిజ్ టీచర్స్ యూనియన్ (గ్రా=ఖ) తెలంగాణ 2026 క్యాలెండర్ సోమవారం రోజు ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్వ మండల ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ రామ్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డి కృష్ణారెడ్డి,నర్వ కాంప్లెక్స్ జిహెచ్ఎం సునీత మేడం నర్వ మండల పిఆర్టీయు అధ్యక్షులు సూరం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి హరీష్, గౌరవాధ్యక్షులు రాఘవ రెడ్డి, పిఆర్టీయు మండల అసోసియేట్ అధ్యక్ష మల్లేష్, జిల్లా కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, పిఆర్టీయు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఉస్మాన్, పిఆర్టీయు సీనియర్ నాయకులు మధుసూదన్, దామోదర్ రెడ్డి, విజయ్ కుమార్, నరేష్ కుమార్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## సర్పంచ్ కు అంగన్వాడీ టీచర్లు సన్మానం



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని తాటికుంట గ్రామంలో సోమవారం సర్పంచ్ బి సరోజా నర్సింహులకు అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది అంగన్వాడీ టీచర్లు సర్పంచ్కు అంగన్వాడి సెంటర్లకు మౌలిక వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ సెంటర్లకు సొంత భవనాలు లేకపోవడంతో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని దానికి గాను అంగన్వాడీ సెంటర్లను సొంత భవనాలు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సరోజ నరసింహులను కోరడం జరిగింది. ఇందుకు సానుకూలంగా స్పందించిన సర్పంచ్ అంగన్వాడీ టీచర్స్ కి భరోసనిస్తూ అన్ని విధాలుగా సహాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మంజుల లక్ష్మనారాయణమ్మ , అనంత తదితరులు పాల్గొన్నారు.

## 7వ తేదీ గద్వాలలో చేనేత క్లస్టర్ అభివృద్ధికి పరికరాల పంపిణీ



**గద్వాల సూర్య ప్రతినిధి :** గద్వాల, గట్టు చేనేత క్లస్టర్ అభివృద్ధికి పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చేనేత డ జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల్ మరియు గట్టు చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకం లబ్ధిదారులకు పరికరాల పంపిణీ కార్యక్రమం ఈనెల 07వ తేదీన ఉదయం 09:00 గంటలకు అనంత కన్వెన్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథులుగా హాజరై, చేనేత పరికరాలను లబ్ధిదారులకు అందజేస్తారని తెలిపారు. అందువల్ల,చేనేత లబ్ధిదారులు సూచించిన సమయానికి హాజరై, ఈ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయాలని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మ్యాడం రామకృష్ణ తెలియజేశారు.

## జజాపూర్‌లో ఘనంగా గంధం ఊరేగింపు



**నారాయణపేట సూర్య న్యూస్ :** నారాయణపేట మండలం జాజాపూర్ లో సోమవారం మదర్ సాబ్ గందం ఉత్సవాలు ఖాషీం నబి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఖాశీం సాబ్ మసీదు నుంచి గంధం ఊరేగింపు ప్రారంభమై గ్రామ వీధుల గుండా మదర్ సాబ్ దర్గాకు చేరుకున్నారు.దర్గాలో గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## పన్నుల వసూళ్లతో పట్టణ అభివృద్ధి - మున్సిపల్ కమిషనర్ శశిధర్



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలో టీఎస్ జెన్కో క్వార్టర్స్ 2025-26 సంవత్సరం వార్షిక పన్ను మున్సిపల్ కమిషనర్ చికినే శశిధర్ గారికి చెల్లించిన 1,00,000 చెల్లించిన జెన్కో ఏడి లక్ష్మ నారాయణ గారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలో పట్టణ అభివృద్ధి, మెరుగైన మౌలిక సదుపాయాలు మరియు నాణ్యమైన ప్రజాసేవల కోసం మున్సిపల్ పన్నుల వసూళ్లు అత్యంత కీలకమని మున్సిపల్ కమిషనర్ శ్రీ చికినే శశిధర్ అన్నారు. మున్సిపాలిటీ ద్వారా వసూలు చేయబడుతున్న ఆస్తి పన్ను, నీటి పన్ను, వాణిజ్య లైసెన్స్ ఫీజులు, ఇతర యూజర్ చార్జీలు మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయ వనరులుగా ఉండి, వీటి ద్వారా తాగునీటి సరఫరా, పారిశుధ్యం, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పార్కులు వంటి మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. పన్నుల వసూళ్లు సమర్థవంతంగా జరిగితే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఆధారపడకుండా మున్సిపాలిటీ స్వయం సమృద్ధిగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయగలుగుతుందని పేర్కొన్నారు. అలాగే, మంచి పన్నుల వసూళ్లు ఉన్న మున్సిపాలిటీలకు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, అమృత్, స్వచ్ఛ భారత్ వంటి ప్రభుత్వ పథకాల నిధులు పొందే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించడం ద్వారా పట్టణ ప్రణాళిక, అత్యవసర పరిస్థితుల నిర్వహణ, పేద వర్గాల సంక్షమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయడం సాధ్యమవుతుందని చెప్పారు. అందువల్ల పట్టణ అభివృద్ధిలో భాగస్వాములై అందరూ బాధ్యతగా పన్నులు చెల్లించి మున్సిపాలిటీకి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీ చికినే శశిధర్ విజ్ఞప్తి చేశారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి: - కలెక్టర్ విజయేందిర బోయి

### - రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబంధనల పై ప్రతిజ్ఞ చేసిన కలెక్టర్,అదనపు కలెక్టర్ లు,అధికారులు




**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** జనవరి 1 నుండి 31 వరకు జరుగుతున్న జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాల్లో భాగంగా సోమవారం కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జిల్లా అధికారులు, సిబ్బంది రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో పనిచేస్తున్న ఉద్యోగులు,ప్రజలు హెల్మెట్ ధరించాలని అన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో తలకు గాయం కాకుండా నివారించి మన విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు పై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని అన్నారు. అలాగే నాలుగు చక్రాల వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి, ఆర్డీవో ఈ. నవీన్, జిల్లా రవాణా శాఖ అధికారి రఘు, డీఆర్డీఓ నరసింహులు, రవాణా శాఖ సిబ్బంది, జిల్లా కలెక్టరేట్ అధికారులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులను అందజేసిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల సూర్య న్యూస్ :** సోమవారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్ నందు మహిళా,శిశు, దివ్యాంగులు,వయోవద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఎనిమిది మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు, ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు సమాజంలో సమాన హక్కులు,గౌరవం,భద్రత కల్పించడమే ఈ గుర్తింపు కార్డు యొక్క ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ కార్డు ద్వారా ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు ప్రభుత్వ సంక్షమ పథకాలు,విద్యా సహాయం,ఉపాధి అవకాశాలు, ఆరోగ్య సేవలు వంటి అనేక సేవలను సులభంగా పొందవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న మొత్తం ఎనిమిది మంది ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిశీలన పూర్తి చేసి ట్రాన్స్‌జెండర్ సర్టిఫికెట్లు మరియు గుర్తింపు కార్డులను అందజేసినట్లు తెలిపారు. అర్హులైన ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు సంబంధిత ప్రభుత్వ పోర్టల్ http://transgender.dosje.gov.in/Applicant/Login ద్వారా దరఖాస్తు చేసుకుని ఈ గుర్తింపు కార్డును పొందాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉందని,వారి సంక్షమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షమ అధికారి సునంద,ట్రాన్స్ జెండర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ఐదు వార్డుల్లో సీపీఐ(ఎం) పోటీ

### - సీపీఐ(ఎం) జిల్లా నాయకులు, మాజీ ఎంపీటీసీ ఏ. యాదయ్య




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఐదు వార్డుల్లో సీపీఐ(ఎం) పోటీ చేయనుందని ఆ పార్టీ జిల్లా నాయకులు, మాజీ ఎంపీటీసీ ఏ. యాదయ్య తెలిపారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పట్టణంలో ఐదు వార్డుల్లో పోటీ చేస్తున్న తమ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని కోరారు. గత ఎన్నో సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తూ పేదల కోసం, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్ల పూర్తి, మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులపై నిరంతరం ఒత్తిడి తెచ్చామని ఆయన గుర్తు చేశారు. ఈ క్రమంలోనే నాగర్‌కర్నూల్ పట్టణంలోని బీసీ కాలనీలో రోడ్లు, వీధిలైట్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలపై నిరాహార దీక్షలు, ధర్నాలు, గ్రూప్ మీటింగులు, వినతిపత్రాల కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. వాటి ఫలితంగా అండర్‌గ్రౌండ్ లీకేజీలు, ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, కరెంటు స్తంభాల సమస్యలు పరిష్కార దిశగా ముందుకు వచ్చాయని అన్నారు. నిత్యం ప్రజా సమస్యల కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని పట్టణ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసరావు, కందికొండ గీత, జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య, టౌన్ నాయకులు శ్రీకాంత్, రాఘవేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సామాజిక సేవా కార్యక్రమం




**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరు మండలం జూరాల గ్రామంలో గత మూడు రోజులుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల సామాజిక సేవా కార్యక్రమం సోమవారం కొనసాగినట్లు కళాశాల ప్రిన్సిపల్ కార్యక్రమ అధికారి గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో కొత్త కాలనీ నూతన స్కూల్ భవనం పరిసరాలను పరిశుభ్రం చేసినట్లు ఇంకుడు గుంతలు తవ్వడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసింహులు కార్యదర్శి దాస్ జూరాల ఫీల్డ్ అసిస్టెంట్ గోపాల్ పర్యవేక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోవిందు, కళాశాల అధ్యాపకులు షకీల్, చక్రపాణి ,అంజలన్న, అలివేలు ,దీక్షత, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల అవస్థ



**తెలకపల్లి సూర్యన్యూస్:** మండల కేంద్రంలో సోమవారం యూరియా కోసం హకా ఎరువుల దుకాణం వద్ద రైతులు ఏరియా కోసం ఉదయం నుంచి సాయంత్రం దాకా నిరీక్షణ చేశారు, సమన్వయం లోపంతో కొంతమంది రైతులు యూరియా ఎంతకు అందక పోవడంతో అవస్థలు పడ్డారు, దుకాణదారు సైతం ఉదయం నుంచి రైతులకు యూరియా బస్తాలు ఇస్తున్నా ఎక్కువ మొత్తంలో అందజేయాలని డిమాండ్ చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు, అయినా కొంతమందికి యూరియా అందకపోవడంతో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు, అధికారులు చెప్పే దానికి చేసే దానికి పొంతన లేకుండా పోతుందని విమర్శలు వస్తున్నాయి, రైతులకు ఇబ్బంది లేకుండా ఏరియా బస్తాలు అందజేయాలని కోరుతున్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం



**మక్తల్ సూర్య న్యూస్ :** లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో ప్రోగ్రాం చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు, పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైనట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్యాంజనేయులు తెలిపారు.ఇందులో భాగంగా సుమారు 60 మంది వరకు కంటి పరీక్షలు నిర్వహించగా... కంటి శస్త్ర చికిత్స అవసరమైన 30 మందిని పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించారు. లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుంచి వేలాదిమందికి ఉచిత కంటి చికిత్సలు నిర్వహించామని, దీంతోపాటు ఇతర సేవా కార్యక్రమాలు సైతం చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, అంబాదాస్ రావు, గవినోళ్ల జైపాల్ రెడ్డి, బి. రమేష్, శరణప్ప, కంటి వైద్య నిపుణులు జ్యోతి, సిబ్బంది ఖాజా పాల్గొన్నారు.

## ట్రాన్స్‌జెండర్లకు సమాజంలో సమాన గౌరవం కల్పించాలి

- జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్
- ఎనిమిది మందికి గుర్తింపు కార్డులు, ధ్రువపత్రాల పంపిణీ



**ఐజ సూర్య న్యూస్ :** సమాజంలో ట్రాన్స్‌జెండర్లకు (తృతీయ ప్రకృతి వ్యక్తులకు) సమాన హక్కులు, గౌరవం మరియు భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నందు మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎనిమిది మంది ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులు మరియు ధ్రువపత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానాంశాలు ఈ గుర్తింపు కార్డుల ద్వారా ట్రాన్స్‌జెండర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యా సహాయం, ఉపాధి అవకాశాలు మరియు ఆరోగ్య సేవలను సులభంగా పొందవచ్చు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకుని గుర్తింపు కార్డులు పొందాలని సూచించారు. ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉందని, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని కలెక్టర్ పునరుద్ఘాటించారు. నిబంధనల ప్రకారం దరఖాస్తులను పరిశీలించిన అనంతరం ఈ ఎనిమిది మందికి ధ్రువపత్రాలను జారీ చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద, లబ్ధిదారులైన ట్రాన్స్‌జెండర్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

- ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పాటించి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం ప్రజావాణి హాల్లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం పై అధికారులకు పలు సూచనలు చేశారు.జనవరి ఒకటి నుంచి నెలాఖరు వరకు జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని దీనిని మరింత పగడ్బందీగా నిర్వహించేం దుకు ముందుగా జిల్లా అధికారులు వారి సిబ్బంది రోడ్డు భద్రత నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించి ఇతరులకు స్ఫూర్తిని ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.చాలామంది జిల్లా అధికారులు వారి సిబ్బంది ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తున్నారని అదేవిధంగా కారు నడిపేటప్పుడు సీట్ బెల్టులు వేసుకోకపోవడం గమనించడం జరిగిందన్నారు.అందువల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని తెలియజేశారు. ఇక నుండి ఐ.డి. ఒ.సి లోపలికి వచ్చే ప్రతి ద్విచక్ర వాహనం దారుడు హెల్మెంట్ లేకుండా వస్తే ముందు జరిమానాలు వేయడం జరుగుతుందని, అయిన తీరు మార్చుకోకపోతే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఇదే విషయం పై అధికారులు తమ దిగువ శ్రేణి సిబ్బందికి సరైన సూచనలు, ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.ఆర్టీసీ, లారీ, ఆటో డ్రైవర్లకు ఈ మాసంలో ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారినీ ఆదేశించారు.సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగే 12 హాట్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, అక్కడ అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డు భద్రత పై సమన్వయంతో పనిచేస్తామని తెలియజేశారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, అడిషనల్ ఎస్పీ బాలాజీ నాయక్, రోడ్డు రవాణ అధికారి మానస, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి : డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని, ఈ మేరకు కార్పొరేషన్ పరిధిలోని డివిజన్లలో నాయకులు, కార్యకర్తలు పర్యటించాలని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేషన్ ను కాంగ్రెస్ పార్టీ గెలిచేవిధంగా సమిష్టిగా పనిచేయాలని కోరారు. టిక్కెట్ల ఎంపిక కోసం సర్వేలు నిర్వహిస్తామని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో పది డివిజన్లకు ఇద్దరి కోఆర్డినేటర్లను నియమించామని అన్నారు. 1 నుంచి 10 డివిజన్లకు బెక్కరి అనితరెడ్డి, ప్రవీణ్, 11 నుంచి 20కు అవేజ్ ఆహ్మద్, నాగరాజు, 21 నుంచి 30 డివిజన్లకు పయాజ్, అబ్రార్, 31 నుంచి 40 డివిజన్లకు అజ్మత్అలీ, ఎండి.ఆక్బర్, 41 నుంచి 50 డివిజన్లకు రాములుయాదవ్, మల్లేష్ యాదవ్, 51 నుంచి 60 డివిజన్లకు సాయిబాబా, బాలస్వామిలను కోఆర్డినేటర్లుగా నియమించడం జరిగిందన్నారు. పోటీలో నిలబడాకునే వారు తమ వ్యక్తిగత బయోడేటా వివరాలను ఆయా డివిజన్ల కోఆర్డినేటర్లకు అందజేయాలని ఆయన కోరారు. టీజీఎంఎఫ్ సి చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ పట్టణంలో జరిగిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో జరిగినవేనని అన్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ లో బైపాస్ రోడ్డు తాగునీటి సమస్య పరిష్కారం కోసం కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పదేళ్లపాటు గత ప్రభుత్వం చేసిందేమిలేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పట్టణానికి రింగ్ రోడ్డు. మరోబైపాస్ రోడ్డు తీసుకొచ్చినట్లు తెలిపారు. సమావేశంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బెక్కరి అనిత, నాయకులు వినోద్ కుమార్. మిథున్ రెడ్డి, ఎం. సురేందర్ రెడ్డి, సీజే బెనహర్, రాజేందర్ రెడ్డి. మక్సూద్, అవేజ్ తదితరులు పాల్గొన్నారు.

**టికెట్ల కోసం సర్వేలు నిర్వహిస్తాం - డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్**

అంతకుముందు పార్టీ కార్యాలయంలో జరిగిన నాయకుల, కార్యకర్తల సమావేశంలో డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ టికెట్ల కోసం సర్వేలు నిర్వహిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. పార్టీ కోసం పని చేసిన వారు సర్వేలో రెండో స్థానంలో ఉన్నప్పటికీ వారిని ఒకటో స్థానంలోకి తీసుకొస్తామని, టికెట్లు ఇస్తామని అన్నారు. కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఎలాంటి అపోహలు ఉన్న జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఎవరి మాటలను నమ్మవద్దని, డిసిసి అధ్యక్షుడు, పట్టణ అధ్యక్షులను సంప్రదించాలని కోరారు. అనంతరం కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు పలువురు నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. 40వ డివిజన్ క్రిస్టియన్ కాలనీ నుంచి సిబి శ్రీ పూజిత దరఖాస్తు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రకుమార్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సీజే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లాలో 30 వేల యూరియా బస్తాల నిల్వ

- జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్

**నారాయణపేటటౌన్ సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన యూరియా బస్తాల నిల్వ ఉందని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ తెలిపారు.మండలం వారీగా జిల్లాలో ఉన్న యూరీయా నిల్వలుదామరగిద్దమండలంలో 1199 బస్తాలు, ధన్వాడ మండలంలో 1582 బస్తాలు,కోస్గి మండలంలో 2731 బస్తాలు, కృష్ణ మండలంలో 1714 బస్తాలు, మద్దూరు మండలంలో 1780 బస్తాలు,మాగనూర్ మండలంలో 4149 బస్తాలు, మక్తల్ మండలంలో బస్తాలు మరీకల్ మండలంలో 2219 బస్తాలు, నారాయణపేట మండలంలో 3376 బస్తాలు, నర్వా మండలంలో 2691 బస్తాలు, ఉట్కూర్ మండలంలో 1089 బస్తాలు మొత్తం 29943 యూరియా బస్తాలు నిల్వ ఉన్నాయని తెలిపారు. అలాగేమార్క్‌ఫెడ్ లో మరో 38045 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయనీ తెలిపారు.వచ్చే మూడు నెలలకు జిల్లాకు అవ సరమైన యూరియా కొరకు పై అధికారులకు నివేదిక పంపడమైనది ప్రతి వారం జిల్లాకు అవసరమైన మేర యూరియా కేటాయించ బడుతుందన్నారు. మండలాల్లో వేసిన పంటల ఆధారంగా యూరియా పంపి ణీ చేయడం జరుగుతుం దన్నారు.రైతులు యూరియా గురించి ఆందోళన చెందకుం డా, వారి అవసరం మేరకు యూరియా కొనుగోలు చేయాలనీ అధికారులకు సూచించారు. డీలర్లు అధికా రుల ఆదేశాలు పాటిస్తూ రైతులకు యూరియా పంపిణీ చేయాలని,అధికారులు సరైన ప్రణాళికలు వేస్తూ అర్హులైన రైతులకు సరిపడా యూరి యా అందేలా చర్యలు తీసు కోవాలనీ సూచించారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757